సాక్షి 24|7

విజయనగరం

శనివారం 19-8-2017

గాలికొదిలేశారు.!

- సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో ఇష్టారాజ్యం
- గణేశ్వరరావు విధులపైనా పర్యవేక్షణ కరువు
- మూడేళ్లుగా విశాఖ నుంచి వస్తున్నా చర్యలు శూన్యం
- రాజకీయ అండ ఉందని భయపడిన ఏడీ
- ఇక్కడ ఉద్యోగం చేస్తూనే విశాఖలో ట్యాంపరింగ్

- 2లో

కాసుల కనికట్టు!

ఓబులరాయుడు చెరువు విస్తీర్ణం: 125 ఎకరాలు

ఆయకట్టు విస్తీర్ణం: 245 ఎకరాలు

మంజూరైన నిధులు: రూ. 10 లక్షలు

చెరువు ఉన్న ప్రాంతం: వేపాడ మండలం

ఆయకట్టు భూములున్న ప్రాంతం: లక్కవరపుకోట మండలం



అనుమతులు లేకున్నా... ఓబులారాయుడు చెరువులో జరుగుతున్న పనులు

- ✧ నీరు చెట్టు పథకం నిధులు స్వాహాకు పాలకపక్షం కుట్ర
- ✧ అనుమతులు లేకుండానే ఓ చెరువు పనులు
- ✧ తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులకోసం పట్టు
- ✧ పర్యవేక్షణపై పరస్పరం ఒకరిపై ఒకరు నెట్టుకుంటున్న అధికారులు
- ✧ పూర్తిస్థాయి విచారణ చేపట్టాలంటున్న రైతులు

నీరు చెట్టు పనులవల్ల అభివృద్ధి మాటెలా ఉన్నా... పాలకపక్ష ఛోటామోటా నేతలు మాత్రం కాసులు కూడబెడుతున్నారు. అనుమతులు తీసుకోకున్నా... పనులు చేపట్టేసి ఆనక బిల్లుల కోసం పట్టుబడుతున్నారు. పోనీ పనులైనా నాణ్యంగా ఉంటున్నాయా... అంటే అదీ లేదు. తూతూ మంత్రంగా ఏదో చేశామనిపించేస్తున్నారు. అధికారులు సైతం ఏమాత్రం పరిశీలించకుండా... అనుమతుల గురించి ప్రశ్నించకుండా... అడిగిన బిల్లులు ఇచ్చేస్తున్నారు.

సాక్షి ప్రతినిధి, విజయనగరం:

నీరు–చెట్టు కార్యక్రమంలో చెరువుల అభివృద్ధి పేరుతో అధికార పార్టీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేకుండానే పనులు తూతూ మంత్రంగా చేసేసి... బిల్లులకోసం అధికారులపై ఒత్తిడి చేసి పనులను రికార్డింగ్ చేయించుకుంటున్నారు. ఇలాంటి కుట్రే ఒకటి లక్కవరపు కోటలో వెలుగు చూసింది. లక్కవరపుకోట

- మిగతా 2వపేజీలో ▶

శాకాంబరివే... బంగారుతల్లీ!



ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారు శ్రావణమాసం నాల్గో శుక్రవారం సందర్భంగా శాకాంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి వేకువ జామునుంచి ఆలయ ప్రధాన అర్చకులు దూసి కృష్ణమూర్తి, మూలా పాపారావు, రమణ, ధనుంజయ్, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకాంబరి మాతగా అలంకరించారు. ఆలయ సూపర్‌వైజర్ ఎమ్. అప్పలనాయుడు, రామారావు పర్యవేక్షించారు.

- విజయనగరం టౌన్:

దళితులను అవమానిస్తే ఊరుకునేది లేదు

- జిల్లామైదాన ప్రాంత గిరిజన సంఘం అధ్యక్షుడు జి.లక్ష్మణ


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న గిరిజన సంఘం నేతలు

గరివిడి: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖమంత్రి సీహెచ్.ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి వెంటనే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని జిల్లా మైదాన ప్రాంత గిరిజన సంఘం అధ్యక్షుడు గేదెల లక్ష్మణ డిమాండ్ చేశారు. దళితులు చదువుకోరు, శుభ్రంగా ఉండరు, అని మంత్రి వ్యాఖ్యానించడం దళితులను కించపరచడమేనని అన్నారు. దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాం గంపై ప్రమాణం చేసిన మంత్రి దళితులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది దళితులు అత్యున్నత పదవుల్లో ఉంటే వారందరికీ చదువు లేకుండా ఉద్యోగాలు ఈ మంత్రి ఇచ్చాడా అని ప్రశ్నించారు. ఈ దేశ ప్రథమ పౌరుడు కూడా ఓ దళిత కుటుంబీకుడే నని గుర్తు చేశారు. దళితులపై జరుగుతున్న దాడులు చూస్తుంటే ప్రభుత్వం, సహచర మంత్రులు ప్రోత్సహించినట్లుందన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్ డి.చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పేకేటి చంద్రరావు, గట్టు రవి, గేదెల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు వరకూ దూరవిద్య దరఖాస్తులకు అవకాశం

పార్వతీపురం టౌన్: దూరవిద్య ద్వారా పదోతరగతి, ఇంటర్ అభ్యసించేందుకు ఈ నెలాఖరువరకూ ఎలాంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులు స్వీకరిస్తామని ఏపీ దూరవిద్య జిల్లా కోఆర్డినేటర్ ఎం.రమేష్‌నాయుడు తెలిపారు. శుక్రవారం పార్వతీపురం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన వారు పదోతరగతి, 15 ఏళ్లు నిండిన వారు ఇంటర్ పరీక్షలు రాయడానికి అర్హులని తెలిపారు. ఆసక్తిగలవారు ఈ నెలాఖరులోగా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజు కట్టవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 31 దూర విద్యా కేంద్రాలున్నాయనీ, పరీక్ష ఫీజు కట్టాలనుకునేవారు దగ్గరలో ఉన్న కేంద్రాల కోఆర్డినేటర్‌లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు ఏపీ దూర విద్య రాష్ట్ర అబ్జర్వర్ కె.రవికుమార్, రామినాయడు పాల్గొన్నారు.

గాలికొదిలేశారు..!

కుటుంబంలో ఎవరైనా తప్పుచేస్తే ఆ బాధ్యత కుటుంబ పెద్దదే. ఏదైనా సంస్థలో ఎవరైనా పొరపాటు చేస్తే బదులివ్వాల్సిన బాధ్యత యాజమాన్యానిది. అలాగే కార్యాలయంలో సిబ్బంది సక్రమంగా నడుచుకోవడం లేదంటే దానికి బాధ్యుడు ఆ విభాగాధిపతే. కానీ ఎవరు ఎలా పోతే మనకెందుకు... మన వరకూ వస్తే అప్పుడు చూద్దాంలే... అనుకుని వదిలేసినా.. తప్పటడుగును ప్రోత్సహించినట్టే. ఆ నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అనర్థాలు జరుగుతాయో చెప్పడానికి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గేదెల గణేశ్వరరావు ఉదంతమే ఉదాహరణ. తన శాఖలో పనిచేసే ఉద్యోగి ఏం చేస్తున్నాడనే పర్యవేక్షణ అసిస్టెంట్ డైరెక్టర్ సరిగ్గా చేసినా, సహచరుడు తప్పుడు మార్గంలో నడుస్తున్నట్లున్నాడని సహోద్యోగులు గుర్తించినా ఇంతటి భారీ కుంభకోణం జరిగి ఉండేది కాదేమో.


సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గణేశ్వరరావు


సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ గోపాలరావు



సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీలుగా పనిచేసిన వారి వివరాల పట్టిక.. వృత్తంలో గణేశ్వరరావు ఇన్‌చార్జ్ ఏడీగా పనిచేసిన కాలం

సాక్షి ప్రతినిధి, విజయనగరం:

జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లుంటారు. ఫీల్డ్ ఇన్‌స్పెక్టర్స్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్(డీఐఓ) ఏదైనా పొరపాటు చేస్తే వారికి మెమోలు ఇవ్వడం మాత్రమే వీరిపని. డీఐఓలు డివిజన్‌కు ఒకరు చొప్పున విజయనగరం, పార్వతీపురంలో ఉన్నారు. టాస్క్‌ఫోర్స్ డీఐఓ ఒకరు ఉన్నారు. మండల సర్వేయర్లు మండలానికొకరు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం బాడంగి, జామి మండలాలకు లేరు. బాడంగి మండలానికి గంట్యాడ సర్వేయర్ చంద్రశేఖర్‌ను డెప్యూటేషన్ వేశారు. వీరిలో కొందరు సెలవులని, క్యాంపులని, మీటింగులని చెప్పి మండలంలో అందుబాటులో ఉండరు. వీరందరినీ కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత ఏడీదే.

ఆయనతో మనకెందుకన్న భయంతో...

సర్వే శాఖ ఏడీగా ఎం.గోపాలరావు తూర్పుగోదావరి జిల్లా నుంచి 2015 ఆగస్టు 18న జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈయన స్వస్థలం శ్రీకాకుళం జిల్లా అయినప్పటికీ తొలిపోస్టింగ్ విజయనగరంలోనే కావడంతో ఇక్కడే స్థిరపడ్డారు. ట్యాంపరింగ్ కింగ్ గణేశ్వరరావు, ఏడీ గోపాలరావులిద్దరూ ఒకే బ్యాచ్‌కు చెందిన వారే. పదవీ విరమణకు సమీపిస్తుండటంతో గోపాలరావు ఆరోగ్య సమస్యల దృష్ట్యా కార్యాలయంపై పర్యవేక్షణ తగ్గించారు. తనకు ఇబ్బందులు తెస్తారనుకునే వారిని చూసీ చూడనట్టు వదిలేశారు. ముఖ్యంగా గణేశ్వరరావు విషయంలో ఇది మరీ ఎక్కువైంది. విశాఖ నుంచి రాకపోకలు సాగిస్తున్నా, విధులకు సక్రమంగా హాజరుకాకపోయినా నిలదీయలేదు. దానికి కారణం లేకపోలేదు. విజయనగరంలో గోపాలరావు గతంలో పనిచేసినపుడు గణేశ్వరరావు తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఎదగాలని ప్రయత్నించాడు. ఆ సమయంలో తనకు అడ్డుగా ఉన్న గోపాలరావును కృష్ణా జిల్లాకు బదిలీ చేయించారు. ఈ విషయంలో ఇద్దరి మధ్యా పొరపొచ్చాలున్నాయి. అయినా ఆయనతో నెగ్గడం కష్టమనే గోపాలరావు మౌనం వహించారు.

ఎంతటివారినైనా దారికి తెచ్చుకునే సత్తా...

ఎంతటివారినైనా దారికి తెచ్చుకునే సామర్థ్యం గణేశ్వరరావుకు ఉంది. వివిధ జిల్లాల్లో 15 ఏళ్ల పనిచేసి తిరిగి జిల్లాకు ఏడీగా గోపాలరావు వచ్చే సరికి గణేశ్వరరావు ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు. అయినప్పటికీ అతని విషయంలో గోపాలరావు కల్పించుకోకుండా వదిలేశారు. తన వరకూ ఎలాంటి సమస్యా రాకూడదని ఆయన్ను పట్టించుకోకుండా వదిలేయడంతో గణేశ్వరరావు తన పనులను నిర్విఘ్నంగా చేసుకుపోయాడు. నిజానికి ఏడీగా ప్రమోషన్ పొందేందుకు ఎలాంటి చర్యలకైనా వెనుకాడని గణేశ్వరరావుకు అంతకుముందు ఏసీబీ కేసులు అడ్డంకిగా మారాయి. అయితే 2011 అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 4 వరకూ ఒకసారి, 2012 జూలై 11 నుంచి ఆగస్టు 13 వరకూ ఒకసారి ఇన్‌చార్జ్ ఏడీగా పనిచేశాడు.

కాసుల కనికట్టు!


నిబంధనలకు విరుద్ధంగా చెరువు పైభాగంలో వేసిన మట్టి

మొదటి పేజీ తరువాయి

మండలంలోని గొల్జాం గ్రామ సమీపంలో గల ఒబులారాయుడు చెరువులో నీరు-చెట్టు పథకంలో అభివృద్ధి చేసేందుకు సుమారు రూ. 10లక్షలు వేపాడ మండలం నుంచి మంజూరయ్యాయి. ఈ చెరువు గర్భం సుమారు 125 ఎకరాలు పూర్తిగా వేపాడ మండలంలో వుంది. చెరువు కింద ఆయకట్టు భూములు సుమారు 245 ఎకరాలు సీతారామపురం, గొల్జాం గ్రామాలు లక్కవరపుకోటలో వున్నాయి. నిధులు మంజూరయ్యేసరికి గొల్జాం గ్రామానికి చెందిన తూర్పాటి జానకీరావు, రామారావు అనే ఇద్దరు వ్యక్తులు పనులు ప్రారంభించారు. రెండు జేసీబీలతో పనులను ప్రారంభించి మట్టిని నిబంధనలకు విరుద్ధంగా చెరువు పైభాగం వైపు వేసి పూర్తి చేశామనిపించారు.

ఇద్దరూ టీడీపీ నాయకులే...

జానకీరావు టీడీపీ తరపున చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా... రామారావు గ్రామ స్థాయి టీడీపీ నాయకుడిగా ఉన్నారు. నిజానికి ఇక్కడ ఏ పని చేయాలన్నా అగ్రిమెంటు ఆయకట్టు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షుల పేరుమీదే జరగాలి. వారు తమకు నచ్చిన వారికి నామినేటెడ్ పద్ధతిలో పనులు అప్పగించి వాటాలు పంచుకోవడం ఆనవాయితీ. కానీ ఈ చెరువు విషయంలో పని పూర్తయినా నేటికీ వర్క్ అగ్రిమెంట్ జరగలేదు. అసలు ఈ పనులు ఫలాన వ్యక్తి నిర్వహించాలనేది ఇంతవరకూ అధికారులు చెప్పలేదు. పైగా ఈ పనుల పర్యవేక్షణ తమది కాదంటే తమదికాదంటూ అధికారులు తప్పించుకోవడం విశేషం. వేపాడ మండల నీటి పారుదలశాఖ జేఈ సాయిలక్ష్మి రూ 10లక్షల అంచనాలతో పనులను గుర్తించారు. పనులు నిర్వహించే బాధ్యతమాత్రం లక్కవరపుకోట నీటిపారుదలశాఖ జేఈ చంద్రశేఖర్‌దని ఆమె 'సాక్షి'కి తెలిపారు. పని అంచనా వేసి నిధులు మంజూ రు చేసే వరకే తమ పని అని ఆమె అంటున్నారు. కానీ నిధులు ఏ మండలం నుంచి విడుదలైతే ఆ మండల జేఈ పనులు పర్యవేక్షించాలని, తమకు సంబంధం లేదని లక్కవరపుకోట జేఈ చంద్రశేఖర్ చెబుతున్నారు.

నిజాలు నిగ్గు తేల్చాల్సిందే...

అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా పనులు నిర్వహించే తీరును చూస్తుంటే టీడీపీ నేతలు నీరు-చెట్టు కార్యక్రమంలో నిధులను దోచుకునేందుకు కుట్ర చేస్తున్నారని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒబులరాయుడు చెరువు గర్భం 125 ఎకరాలు వుంటే అభివృద్ధికి కేవలం రూ. 10లక్షలు మంజూరవడం కూడా పలు అనుమానాలకు తావిస్తోంది. అంతకంటే ఎక్కువ నిధులు మంజూరైతే టెండర్ పిలిచి పనులు నిర్వహించాల్సి వుంటుందని భావించి అంత వరకే నిధులు విడుదల చేసి నామినేటెడ్ పద్ధతిలో పనులు జరిపించినట్లు చూపించి బిల్లులు ఇచ్చేందుకు పథకం వేసినట్లు కనిపిస్తోంది.

వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి

విజయనగరం టౌన్: పట్టణానికి చెందిన ప్రబోధ సేవా సమి తి, హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రింగురోడ్డు వద్ద ఐదురోజులుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఇందులో భాగంగా శుక్రవారం శ్రీకృష్ణుని విగ్రహంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు, ఆధ్యాత్మిక నాటికలతో అంగరంగవైభవంగా ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ భగవద్గీతలో చెప్పిన కర్మ, బ్రహ్మ, భక్తియోగాలు ఆచరించాలని, అధర్మ కార్యాలకు దూరంగా ఉండాలని, అప్పుడే శ్రీకృష్ణుని పుట్టినరోజు పండగకు నిజమైన అర్థమని తెలిపారు. ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ నుంచి మొదలైన ఊరేగింపు కోట, పైడితల్లి ఆలయం మీదుగా ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వరకూ సాగింది. కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.


శ్రీకృష్ణుని విగ్రహంతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

కాలువలో యువకుడి గల్లంతు

- బాధితుడిది విజయనగరం జిల్లా

కొత్తపట్నం: పనిలో చేరేందుకు వచ్చిన యువకుడు కాలువలో గల్లంతయ్యాడు. ఈ సంఘటన బీరంగుంట ఉప్పు నీటి కాలువలో గురువారం జరగగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కొండపెన్నిడి గ్రామానికి చెందిన తోయేటి జగ్గారావు (25) రొయ్యల చెరువుల్లో పని చేసేందుకు ఈ నెల 17న బీరంగుంట చెరువుల వద్దకు వచ్చాడు. అతడితో పాటు అదే గ్రామానికి చెందిన ఎం.మోహన్ కూడా ఉన్నాడు. ఇప్పటికే వారి బంధువులు కొందరు రొయ్యల చెరువుల్లో పనికి కుదిరారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో జగ్గారావు ఒంటరిగా బకింగ్ హామ్ కాలువ నుంచి రొయ్యల చెరువులకు ఉప్పు నీటి కాలువ వెంబడి వెళ్లాడు. మధ్యాహ్నం దాటినా అతడి ఆచూకీ తెలియక పోవడంతో స్నేహితుడు మోహన్ అప్రమత్తమయ్యాడు. కాలువ వెంబడి చూసుకుంటూ వెళ్లాడు. కాలువలో ఖైనీ ప్యాకెట్ తేలుతూ కనిపించింది. నీటిలో గల్లంతై ఉంటాడని అనుమానించి జగ్గారావు బంధువులకు సమాచారం ఇచ్చాడు. బంధువులు వచ్చి శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. స్నేహితుడు మోహన్, గ్రామస్తులను విచారించారు. అప్పటికే చీకటి పడటంతో జగ్గారావు ఆచూకీ కోసం శనివారం గాలించాలని పోలీసులు, అధికారులు నిర్ణయించారు.

సవాళ్లను దీటుగా ఎదుర్కోవాలి

● ఎస్పీ పాలరాజు

డెంకాడ(నెల్లిమర్ల): పోలీసులకు విధి నిర్వహణలో అనేక సవాళ్లు ఎదురౌతాయని, ఎలాంటి సవాళ్లు ఎదురైనా వాటిని ఎదుర్కొనే విధంగా శిక్షణలో రాటుదేరాలని ఎస్పీ జి.పాలరాజు అన్నారు. చింతలవలస ఐదవ ఏపీ ఎస్పీ బెటాలియన్లో ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందేందుకు వివిధ జిల్లాల నుంచి కొత్తగా ఎంపికైన 206 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ విచ్చేయగా శుక్రవారం వీరికి శిక్షణ ప్రారంభమైంది. ఇందులో పాల్గొన్న ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ తొమ్మిది నెలల శిక్షణా కాలం ఉద్యోగ జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పోలీసుల విధి నిర్వహణలో రకరకాల సమస్యలు ఎదురౌతాయన్నారు. వాటిని సమయస్ఫూర్తితో విధి ధర్మంతో పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. శిక్షణ ఇలాంటి ఎన్నో అంశాలు నేర్చుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. శాంతిభద్రతల సమస్యలు, తీవ్ర వాద సమస్యలు ఎదురైనప్పుడు ఎలా వ్యవహరించాలో శిక్షణలో తెలుసుకోవాలన్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి 9, విశాఖ నుంచి 59, తూర్పు గోదావరి నుంచి 72, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి 66 మంది కానిస్టేబుల్స్ శిక్షణకు వచ్చారు. కార్యక్రమంలో బెటాలియన్స్ డీఐజీ కె.సూర్య చంద్, ఇన్‌చార్జ్ అడిషినల్ కమాండెంట్ ఎంబీవీ సత్యన్నారాయణ, బెటాలియన్ పోలీస్ అధికారులు జీవీ ప్రభాకరరావు, ప.నరసింహరాజు, కె.తిరుమలరావు, జి.రవీంద్ర, రంగారావు, సీతారామ్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

ప్రజల సమస్యల పరిష్కారానికే ‘ మీతో మీ ఎస్పీ’

విజయనగరం టౌన్: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు మీతో మీ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ జి.పాలరాజు స్పష్టం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి 12 గంటల వరకూ జిల్లా పోలీసు కార్యాలయంలో మీతో మీ ఎస్పీ ద్వారా తొమ్మిది ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యలను విని వాటిని పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకున్నారు. ప్రదీప్‌నగర్‌కి చెందిన నారాయణ అనే వ్యక్తి ఎస్పీకి ఫోన్ చేస్తూ గంటస్తంభం, కోట ప్రాంతాల్లో కూరగాయల వ్యాపారులు రోడ్డుపైనే వ్యాపారాలు నిర్వహించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన ఎస్పీ ట్రాఫిక్ పోలీసులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్వతీపురం పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఫోన్ చేసి తమ లారీ పోయినందున , పార్వతీపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు, కానీ లారీ ఆచూకీ ఇంకా లభించలేదని, త్వరితగతిన కేసు పరిష్కరించాల్సిందిగా ఎస్పీకి ఫి ర్యాదుచేశారు. జబల్‌పూర్ నుంచి ఆదినారాయణ అనే వ్యక్తి ఎస్పీకి ఫోన్ చేసి తన కుమారుని ఉద్యోగ విషయమై జాబ్ వెరిఫికేషన్ రిపోర్టు ఇంకనూ సంబంధిత కార్యాలయానికి రాలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎస్పీ పోలీస్ శాఖ నుంచి ఇంతకు ముందే జాబ్ వెరిఫికేషన్ పూర్తయినట్లు, సంబంధిత రిపోర్టును పంపివేసినట్లు తెలిపారు. వీటిపై స్పందించిన ఎస్పీ తగు చర్యలకు ఆదేశించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుని మృతి

భోగాపురం(నెల్లిమర్ల): అక్కివరం కూడలి సమీపంలో పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక యువకుడు మరణించాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ తారకేశ్వరరావు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని వివరాలు కోసం ప్రయత్నించగా మృతుని వివరాలు తెలియరాలేదు. విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు వెళ్లే వాహనం ఢీకొన్నట్లు ఆయన తెలిపారు. మృతుడు నీలం రంగు ప్యాంటు, చారల షర్టు వేసుకుని ఉన్నట్లు చెప్పారు. మృతునికి సుమారు 25సంవత్సరాలు ఉండవచ్చునని అన్నారు. మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. తెలిసిన వారు ఎవరైనా 9440795926, 08922 240433 నంబరుకి సంప్రదించవచ్చునని తెలిపారు.

ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం

తెర్లాం రూరల్: రోడ్డు పక్కన నడుస్తున్న వ్యక్తిని ఆటో ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు శుక్రవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎం.ఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన దాలి వెంకటరావు(48) అనే వ్యక్తి ఆటో ఢీకొనడంతో మృతి చెందాడు. గురువారం రాత్రి తెర్లాం జంక్షన్ నుంచి నడుచుకుంటూ గ్రామం వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో ఎం.ఆర్ అగ్రహారం వైపు వస్తున్న ఆటో రోడ్డు పక్కన నడుస్తున్న వెంకటరావును ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలైన ఆయనను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెర్లాంలోని ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. ఆసుపత్రిలో గాయపడిన అతనికి ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్య సేవల నిమిత్తం రాజాంలోని జీఎంఆర్ కేర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. జీఎంఆర్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి వెంకటరావు మృతి చెందాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. మృతదేహానికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో తెర్లాం ఎస్ఐ శవ పంచనామ చేసి, పోస్టుమార్టం నిమిత్తం రాజాం సీహెచ్‌సీకి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొండచిలువ హతం


హతమైన కొండ చిలువను చూపిస్తున్న వెంకటనాయుడు

రామభద్రపురం: మండలంలోని సోంపురం వద్ద ఉన్న గని సంస్థకు మర్రివలస నుంచి వెళ్లే మార్గంలో కొండచిలువను హతమార్చిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... నాయుడువలసకు చెందిన బంకురు పైడిరాజు తన చెరకుకు గడ్డి నివారణ మందు పిచికారి చేస్తుండగా పది అడుగుల కొండ చిలువ కనిపించింది. దాన్ని చూసిన పైడిరాజు వెంటనే హతమార్చాడు. దాన్ని గ్రామంలోకి తీసుకురావడంతో గ్రామస్తులు చూసేందుకు పోటీ పడ్డారు.

మద్యం సీసాల పట్టివేత


మద్యం సీసాలతో పట్టు పడిన మహిళ

గజపతినగరం రూరల్: బొండపల్లి మండలం చిన్న తామరాపల్లి గ్రామంలో మద్యం అమ్ముతున్న నడుపూరు కృష్ణమ్మ 48 మద్యం సీసాలతో పట్టుబడినట్లు ఎక్సైజ్ ఎస్ఐ టి.భాస్కరరావు తెలిపారు. శుక్రవారం అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్న కృష్ణమ్మను పట్టుకున్నట్టు చెప్పారు. ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైల్వే ప్రయాణికులకు నాణ్యమైన సేవలు

☛ రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ రావు

విజయనగరం టౌన్: స్వచ్ఛ రైల్ ...స్వచ్ఛతలో భాగంగా స్థానిక రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ప్రయాణికుల నుంచి రైలు ప్రయాణం ఎలా ఉంది, లోటుపాట్లు ఏంటన్న విషయాలను అధికారులు అడిగి వారి నుంచి వివరాలు సేకరించారు. రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ డివిఎన్.రావు సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరి వరకూ ప్రతీ రోజూ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ప్రయాణికులు పొందుతున్న సౌకర్యాలు, అసౌకర్యాలను అడిగి తెలుసుకున్నామన్నారు. వాటిని ఆధారంగా చేసుకుని మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రైల్వేస్టేషన్ మేనేజరు ఓంకారమూర్తి, రైల్వే కమర్షియల్ అధికారులు ప్రసాద్ , హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.


రైలు ప్రయాణికుల నుంచి వివరాలు సేకరిస్తున్న అధికారులు

మహిళలు కష్టాలను ధైర్యంగా ఎదిరించాలి


మాట్లాడుతున్న శ్రీవాణి

గరివిడి(చీపురుపల్లి): ప్రస్తుత సమాజంలో మహిళలకు అనేక కష్టాలు ఎదురవుతాయని వాటిని ధైర్యంగా ఎదిరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా హక్కుల సభ్యురాలు కె.శ్రీవాణి అన్నారు. పట్టణంలోని ఎస్‌డీఎస్ అటానమస్ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ‘ఆత్మ రక్షణ’పై శిక్షణ శిబిరాన్ని ఆ కళాశాల విద్యార్థినులకు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజాన్ని వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సంస్కృతిని మహిళలు విడనాడాలని, చిన్న చిన్న వివాదాలకు దూరంగా ఉండాలని ప్రతి చిన్న విషయం కోసం అధిక ఒత్తిడి చెందవద్దని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.చంద్రమౌళి పట్నాయక్, ప్రిన్సిపాల్ ఎ.రామ్మోహన్‌రావు, జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి పాడి గేదె మృతి


విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గేదె

శృంగవరపుకోట: పట్టణంలో ఆర్.సి.ఎం స్కూల్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. స్థానిక మునసబు వీధికి చెందిన ఎలమంచిలి రమణమ్మ రోజూ మాదిరిగా తన పాడిగేదెను మేతకు వదిలింది. కాగా స్థానిక ఆర్.సి.ఎం స్కూల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టుపక్కల పచ్చిక ఉండటంతో గేదె ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరలోకి వెళ్లింది. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ, కంచె లేకపోవటంతో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురైన పాడిగేదె వెంటనే సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. దీంతో గేదె యజమానురాలు రమణమ్మ బోరుమంది. దీని విలువ రూ.30 వేలు ఉంటుందని గొల్లుమంది.

పిడుగు పాటుకు విద్యుత్ ఉపకరణాలు దగ్ధం

భోగాపురం: మండలం రావాడ గ్రామంలో గురువారం రాత్రి పిడుగు పాటుకి విద్యుత్ ఉపకరణాలు దగ్ధం అయ్యాయి. మెట్టపైన కాలనీలో కనకల శ్రీను శ్లాబు ఇంటిపైన పిడుగు పడడంతో పరిసరాల్లో ఉన్న నివాసగృహాల్లో టీవీలు, సెట్‌టాప్ బాక్సులు, ఫ్రిజ్, ఫ్యాన్లు, లైట్లు కాలిపోయాయి. అదే విధంగా పిడుగు పడిన ఇల్లు గోడలు బీటలు వారాయి. విద్యుత్ వైరింగు మొత్తం కాలిపోగా ఫ్రిజ్, టీవీ, లైట్లు, ఫ్యాన్లు కాలిపోయాయి. తాలాడ శ్రీను ఇంట్లో టీవీ, సెట్‌టాప్ బాక్స్, లైట్లు కాలిపోయాయి. కొయ్య రాము ఇంట్లో టీవీ, సెట్‌టాప్ బాక్సులు అవనాపు వెంకటరమణ ఇంట్లో ఫ్యాను కాలిపోయాయి.

అఖిల గాండ్ల, తెలకుల యువజన శంఖారావం రేపు

విజయనగరం కంటోన్మెంట్: విజయవాడలో ఈ నెల 20న జరగనున్న రాష్ట్ర స్థాయి గాండ్ల, తెలకుల యువజన సంఘ శంఖారావానికి ఆయా సామాజిక వర్గాల ప్రజలు తరలి రావాలని ఆ సంఘ నాయకులు రుద్ర గోపి తదితరులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి స్వాతంత్ర్య సిద్ధించి ఏడు దశాబ్దాలు పూర్తయినా గాండ్లు, తెలకుల సామాజిక వర్గాల్లో ఎటువంటి మార్పు, అభివృద్ధి కానరాలేదన్నారు. ఈ సామాజిక వర్గాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ, రంగాల్లో గాండ్ల, తెలికుల అభ్యర్థులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారైందన్నారు. వీటన్నింటినీ పరిష్కరించుకుని, డిమాండ్లను సాధించుకునేందుకు ఈ నెల 20న విజయవాడ గవర్నర్ పేటలోని మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాలులో యువజన శంఖారావం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

ఆర్టీసీ సమాచారం

అడ్వాన్స్ బుకింగ్ :	08922 234911
విచారణ కేంద్రం :	08922-225333,
వాణిజ్య సమాచారం :	9704222047
ఫిర్యాదువిభాగం :	738292372
టోల్ ఫ్రీ నెంబర్ :	1800-200-4599

హోటల్స్ ఫోన్ నంబర్స్

హోటల్ రవిరాజ్	08922-225326, 223338
హోటల్ వైట్లా	08922-272250, 272251
ఎస్వీఎన్ హోటల్	08922-277770
హోటల్ విజయనగర్	08922-223203
మారుతీ పర్ణశాల	08922-227779
కృష్ణాభవన్	08922-224509
హోటల్ పూర్ణిమ	08922 - 223345
మయూరా	08922 - 223345
హోటల్ బాలాజీ	08922229445,233666
హోటల్ పీకాక్	08922 - 223355
సెంట్రల్ కేఫ్	08922 - 222265
శ్రీ లక్ష్మీవిలాస్	08922 - 223803
హోటల్ మారుతీ	08922 - 226345
హోటల్ బ్లూ ఎర్త్	08922 - 233099

విజయనగరంలో పుస్తకాల షాపులు

వెంకటేశ్వరా బుక్ పాయింట్ :	08922-233634
హిమాంశు బుక్ డిపో :	08922-225422
గుప్త బుక్ డిపో :	9848038041
స్టూడెంట్ ఎంపోరియం :	9885686500
జ్యోతి బుక్ డిపో :	9502020250
సాయి శ్రీదివ్య బుక్ సెంటర్ :	9494640312
మను ఎంటర్ ప్రైజస్ :	9885714043
రవ్వా అప్పలనరసింహులు సన్స్ :	08922-225210
జైన్ బుక్ డిపో :	9811099506
తపస్సు బుక్ డిపో:	9963068913
శ్రీ మణికంఠ బుక్ కార్నర్ :	9030932331
సంతోష్ సంపత్ బుక్ స్టేషన్ :	08922-220023
ప్రకాష్ బుక్ షాప్:	9394743047
ఓల్డ్ ఈజ్ గోల్డ్ బుక్‌షాప్:	9866038154
శ్రీసాయిబాలాజీ బుక్స్ అండ్ స్టేషనరీ :	08922-228498
చిత్తరంజన్ బుక్ సెంటర్ :	08922-224733
సాయిభార్గవి బుక్ డిపో :	08922-220456
శ్రీ శ్రీనివాసా బుక్ డిపో:	9440527071
రవితేజా బుక్ షాప్:	08922-240999
శ్రీ రామా బుక్ సెంటర్:	9849663015

ఎమర్జెన్సీ ఫోన్ నంబర్లు

ఈకాంవెల్ అంబులెన్స్	08942-224142
రెడ్‌క్రాస్ అంబులెన్స్, శ్రీకాకుళం	08942-226555

విజయనగరంలో ఫంక్షన్ హాల్స్ ఫోన్ నంబర్లు

మారుతీ రెసిడెన్సీ	08922 222834
శ్రీలక్ష్మినారాయణ గార్డెన్ ఫంక్షన్ హాల్	9848683393
హోటల్ వైట్ల రెసిడెన్సీ	08922- 272250
హోటల్ మయూర	08922-235888
శ్రీబాలాజీ ఇంటర్నేషనల్	08922-233666
అనుప్రియ కల్యాణ మండపం	08922-226585
ఎస్వీఎన్ లేక్ ప్యాలెస్	08922-277770
కాకతీయ ఫంక్షన్ హాల్	08922-235009
టీటీడీ కల్యాణ మండపం	8922- 222769
ఆర్.కె. ఫంక్షన్ హాల్	9959693355
ఐఎంఏ ఫంక్షన్ హాల్	8179408430
కానుకుర్తివారి సత్రం(లయన్స్ కమ్యూనిటీ హాల్)	08922-235168
నాయుడు ఫంక్షన్ హాల్	9440512342
పి.వి.జి.రాజు క్షత్రియ కల్యాణ మండపం	9703237479, (08922-232323)
మెసానిక్ టెంపుల్	08922-231746
రెవెన్యూ కల్యాణ మండపం	9985177387
లేడీస్ రిక్రియేషన్ క్లబ్	9492855531

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజాము న ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్ధబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

- నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
29.5°	25.5°

నేడు : కొద్దిపాటి జల్లులు పడవచ్చు. ఆకాశం మేఘావృ తమై ఉదయం అనుకూలంగా, మధ్యాహ్నం ఉక్కపోతగా ఉండవచ్చు. గరిష్టం 29డి. కనిష్టం: 25డి.

రేపు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం, మధ్యాహ్నం హాయిగా, రాత్రి ఆహ్లాదంగా ఉండవచ్చు. గరిష్టం 30 డి. కనిష్టం: 25డి.

సోమవారం: చిరుజల్లులు పడవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉదయం సౌలభ్యంగా, మధ్యాహ్నం వేడిగా ఉండవచ్చు. గరిష్టం: 31డి. కనిష్టం:25డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	944193650
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 87	రూ. 144	రూ. 154

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	362–00
విజయనగరం	366–00
శ్రీకాకుళం	366–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	30,380
బంగారం (22సి. 10గ్రా)	27,950
వెండి కిలో	40,500

మీకోసం

29న తపాలా అదాలత్

విజయనగరం మున్సిపాలిటీ: తపాలా వినియోగదారులకు అందుతున్న సేవలపై ఈ నెల 29న 91వ తపాలా అదాలత్ నిర్వహిస్తున్నట్లు తపాల శాఖ సహాయ సంచాలకుడు వై.ఎస్.నర్సింహరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం పోస్టల్ రీజియన్ పరిధిలోని తపాలా వినియోగదారులకు అందుతున్న సేవలపై వ్యక్తిగత ఫిర్యాదులు, ఇతర సమస్యల పరిష్కారానికి ఆ రోజు విశాఖపట్నం ఎంవీపీ బస్ కాంప్లెక్స్ సమీపంలో గల పోస్టుమాస్టర్ జనరల్ వారి కార్యాలయానికి హాజరుకావాలన్నారు.

నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

విజయనగరం మున్సిపాలిటీ: ఎలయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్–105 ఆధ్వర్యంలో తోటపాలెం గాయత్రీ స్కూల్‌లో ఈ నెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించనున్నట్లు క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు నిర్వహించే వేడుకల్లో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలో విశిష్ట సేవలందించిన పలువురిని సత్కరిస్తామన్నారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	ఈట్ అవుట్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	సరదాగా కాసేపు
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యూక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేలింగ్‌బాజ్ 2



అధికారుల నిర్లక్ష్యం... ప్రజలకు శాపం

- వర్షాకాలంలో ప్రమాదకరంగా మారిన ప్రయాణం
- గుంతల్లో పడి గాయపడుతున్న వాహన చోదకులు
- కానరాని హెచ్చరిక బోర్డులు



ఆనందగజపతి ఆడిటోరియం వద్ద గుంతలోకి వెళ్లిపోయిన కారు

ప్రమాదకరంగా మారిన రింగ్ రోడ్డు ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ - కోట రహదారి

విజయనగరం మున్సిపాలిటీ:

జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. పట్టణాభివృద్ధి పేరిట చేపడుతున్న రహదారుల విస్తరణ పనుల్లో అధికారులు జాగ్రత్త చర్యలు పాటించకపోవడంతో వాహన చోదకులకు శాపంగా మారింది. రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు విస్తరణ కోసం తవ్వి వదిలేసిన గుంతల్లోకి నీరు చేరింది. దీంతో వాహన చోదకులు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సింహాచలం మేడ నుంచి రింగ్‌రోడ్ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఆనందగజపతి ఆడిటోరియం వద్ద ఓ కారు విస్తరణ కోసం తవ్విన గుంతలోకి వెళ్లిపోయింది. అయితే పెద్ద ప్రమాదం సంభవించకపోవడంతో వాహనంలో ఉన్న వారు ఊపిరిపీల్చుకున్నారు. అయితే అధికారులు, కాంట్రాక్టర్లు ఈ విషయంలోవ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై పట్టణ వాసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆరు నెలలుగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు పగటిపూట పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకుని రాత్రిపూట పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. ఫలితంగా ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు.

బురదమయం

పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే రామానాయుడు రోడ్డు బురదమయంగా మారింది. చెరువు గట్టు అభివృద్ధి పనుల పేరిట వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన మట్టి వేస్తుండగా... ఆ వాహనాల రాకపోకలు సాగించే సమయంలో రామానాయుడు రోడ్డుపై మట్టి చేరుతోంది. దీంతో ఆ రహదారి మొత్తం బురదమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారుల ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రమాదకరంగా రహదారులు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభవంతో ఆదివారం రాత్రి నుంచి విజయనగరం పట్టణంలో కురుస్తున్న వర్షాలకు పరిస్థితి ప్రమాదకరంగా మారింది. టీడీపీ పాలకవర్గ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి చేపడుతున్న రహదారి విస్తరణ పనులు ఇందుకు వేదికగా మారాయి. ప్రస్తుతం కోట జంక్షన్ నుంచి రింగ్‌రోడ్ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 80 అడుగుల మేర విస్తరణ పనులు జరుగుతుండగా... సింహాచలం మేడ నుంచి బాలాజీ జంక్షన్ వరకు విస్తరణ పనులు సాగుతున్నాయి. దీంతో ఈ రెండు మార్గాల్లో ప్రమాణం ప్రమాకదరంగా మారింది. కోట జంక్షన్ నుంచి రింగ్ రోడ్ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ వరకు చేపడుత్ను పనుల్లో భాగంగా రహదారికి సగభాగం తవ్వి వదిలేయగా.... అందులో వర్షపు నీరు నిల్వ ఉండిపోవడంతో ఆ మార్గం గుండా రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అసలే రద్దీ మార్గం కాగా... పాఠశాలలకు వెళ్లి వచ్చే చిన్నపిల్లలు అదుపుతప్పి పడిపోతే పరిస్థితి ఏంటన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కనీసం హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

విజయనగరం మున్సిపాలిటీ: విద్యుత్ లైన్ నిర్వహణ పనుల్లో భాగంగా విజయనగరం నియోజకవర్గంలోని 20 ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ విజయనగరం డీఈ జి.ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ పరిధిలో ప్రతి శనివారం చేపట్టే నిర్వహణ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట ప్రకటించిన ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విజయనగరం పట్టణంలోని పీడబ్ల్యూ మార్కెట్, ట్యాంక్‌బండ్ రోడ్, దాసన్నపేట, బాలాజీనగర్, ఆర్‌టీసీ కాంప్లెక్స్ ఏరియా, తోటపాలెం, ప్రదీప్‌నగర్, కంటోన్మెంట్, కేఎల్ పురం, బాలాజీ మార్కెట్, కొత్తపేట, లంకాపట్నం, బాబామెట్ట, వీటీ అగ్రహారం, పూల్‌బాగ్, వేణుగోపాలపురం ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. అదేవిధంగా మండలంలోని దుప్పాడ, సారిక, కోరుకొండ, రాకోడు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, నిర్వహణ పనుల అనంతరం సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

కనీస సదుపాయాలు కల్పించండి..

- మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు గోడు వెల్లబోసుకున్న బాధితులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం మున్సిపాలిటీ: మేం మున్సిపాలిటీ డిమాండ్ చేసే ట్యాక్స్ మొత్తాన్ని ఏటా చెల్లిస్తున్నాం.... కానీ మా ప్రాంతాన్ని శుభ్రం చేయాలంటే సిబ్బందికి డబ్బులు ఇచ్చి చేయించుకోవాల్సి వస్తోంది.... కనీసం మంచి నీరు తాగేందుకు మున్సిపల్ కుళాయి కూడా లేని పరిస్థితి..... ఈ సమస్యలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోరు.... ఇప్పుడేమో పట్టణాభివృద్ధి పేరిట రోడ్డు విస్తరణలు చేస్తున్నాం... మీ ఆస్తులు కోల్పోయినా సహకరించాలని కోరుతున్నారు.... మీ మాట విని రహదారి విస్తరణకు సహకరిస్తాం... అప్పుడైనా చేతులు దులుపుకుని వెళ్లిపోకుండా.... మా సమస్యలపై దృష్టి సారించాలంటూ రహదారి విస్తరణ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం మున్సిపాలిటీ నేతృత్వంలో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో పట్టణంలోని మయూరి జంక్షన్ నుంచి బాలాజీ జంక్షన్ వరకు చేపట్టనున్న 100 అడుగుల రహదారి విస్తరణలో నష్టపోయే బాధితులతో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఇన్‌చార్జి కమిషనర్ కె. కనకమహాలక్ష్మి మాట్లాడుతూ, బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు బాధితులు మాట్లాడుతూ, మున్సిపాలిటీ చేపట్టే కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నామని, అయితే త్వరితగతిన పనులు ముగించి తమ వ్యాపారాలకు పెద్ద మొత్తంలో నష్ట జరగకుండా చూడాలన్నారు. మరికొందరు బాధితులు మాట్లాడుతూ విస్తరణలో నష్టపోయే తమకు పరిహారం కింద ప్రభుత్వ ధర ప్రకారం నగదు చెల్లించాలని, టీడీఆర్‌లు వద్దని కోరారు. అనంతరం చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ, బాధితులకు టీడీఆర్‌లు ఇస్తామని, వాటిని విక్రయించుకునేందుకు అవకాశం ఉందన్నారు. పూర్తిగా నష్టపోయిన వారికి ప్రత్యామ్నాయ దుకాణాలు కేటాయిస్తామని చెప్పారు. ఈ నెలాఖరున నిర్వహించే రెండో సమావేశం నాటికి బాధితులు తమ అంగీకార పత్రాలను అందజేయాలని కోరారు. సమావేశంలో టౌన్‌ప్లానింగ్ అధికారి శోభన్ బాబు, సర్వేయర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‘ఫిజియోథెరపీ సేవలు ఎంతో విలువైనవి’



ప్రత్యేక అవసరాలగల పిల్లలకు ఫిజియోథెరపీ చేస్తున్న సిబ్బంది

విజయనగరం మున్సిపాలిటీ: శారీరక అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు ఎంతో విలువైనవని ఫిజియోథెరపిస్ట్ పి. స్వాతి అన్నారు. పట్టణంలోని బాబామెట్టలో గల కళ్యానంద భారతి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 ఏళ్ల లోపున్న దివ్యాంగులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం పది మంది చిన్నారులకు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు ఎస్.ఉదయలక్ష్మి, ఎస్.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో పందుల స్వైరవిహారం



మంగళవీధిలో సంచరిస్తున్న పందులు

విజయనగరం పూల్‌బాగ్: పట్టణంలోని నాలుగోవార్డు పరిధి పూల్ బాగ్‌కాలనీ, మంగళవీధుల్లో పందులు స్వైరవిహారం చేస్తుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో ఎక్కడికక్కడ చెత్తపోగులు ఉండడంతో పందులు వీధుల్లో తిరుగుతున్నాని, దీంతో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి...

- డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న శ్రీరామ్మూర్తి

విజయనగరం ఫోర్ట్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని డాక్టర్ అక్కెన శ్రీరామ్మూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో స్పార్క్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేశాసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితం అవుతుందని, తద్వారా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. కార్యక్రమంలో పీవీ పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాడి-పంట



- ప్రతి ఇంటా పెరుగుతున్న వినియోగం
- మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్
- సాగు చేయడం ఎంతో సులభం

చిన్నదోస సాగు... లాభాలు బాగు..

విజయనగరం ఫోర్ట్:

ఆరోగ్యానికి అంతా ఇప్పుడు పెద్ద పీట వేస్తున్నారు. మందులతోగాకుండా తినే ఆహారంలో స్వల్ప మార్పుల ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటున్నారు. అనవసర జంక్‌ఫుడ్స్ జోలికి వెళ్లకుండా చిన్నదోసకాయలు(గెర్కిన్స్)పై మక్కువ పెంచుకుంటున్నవారూ ఎక్కువగానే ఉన్నారు. ప్రధానంగా ధర కూడా అందుబాటులో ఉండటం కూడా ఓ కారణం. అందుకే మార్కెట్‌లో ఈ వీటికి డిమాండ్ పెరుగుతోంది. రైతులు కూడా దీనిని సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. దోసకాయల్లో 90 శాతానికి పైగా నీరే ఉంటుంది. దీనివల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావు. ఈ పంట సాగు విధానం గురించి ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎం.వి.వి.శ్రీనివాస్ ఏమంటున్నారంటే...

- ఎగుమతులకు అనువైన చిన్న దోసకాయ పంటను ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు. పంట కాలం కేవలం 65 నుంచి 75 రోజులు మాత్రమే.
- పంట నాటిన 35 నుంచి 40 రోజుల్లో కాపునకు వస్తుంది. కాపు వచ్చిన దగ్గర నుంచి ప్రతీ రోజూ కాయలు కోయాల్సి ఉంటుంది.
- సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే ఎకరాకు సగటున 30 నుంచి 50 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది.

నేలలు: నీటి పారుదల వసతి కలిగిన సారవంతమైన ఇసుక నేలలు, చదునుగా ఉండే ఎర్ర నేలలు ఈ పంటకు అనుకూలం.

- నీరు నిలిచే అవకాశం ఉన్న లోతట్టు, భూములు, చవుడు నేలలు పంటసాగుకు పనికిరావు.
- దోస పంటసాగుకు నిర్దేశించిన భూమిని 4 నుంచి 5 సార్లు మెత్తగా బాగా గుల్ల బారేలా దున్ని విత్తడానికి అనువైన స్థితి తీసుకురావాలి. క్రితం పంట తాలూకా చెత్తా చెదారం లేకుండా పూర్తిగా ఏరివేసి నేలను చదును చేసుకోవాలి.

అనువైన రకాలు:

అన్ని రకాల హైబ్రిడ్ రకాలు వేసుకోవచ్చు. ఎకరాకు 8 నుంచి 10 టన్నులు బాగా మాగిన పశువుల ఎరువును వేసుకుని భూమిలో పూర్తిగా కలియదున్నాలి.

- ఆఖరి దుక్కిలో ఎకరాకు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేసుకుని సాలుకు, సాలుకు మధ్యన నాలుగు అడుగుల దూరం ఉండేలా బోదెలు వేసుకోవాలి.
- విత్తనం నాటేందుకు ముందుగా బోదెల్లో ఎకరాకు 100 కిలోల డైఅమ్మోనియం సల్ఫేట్(డీఏపీ) 50 కిలోల పొటాష్, 40 కిలోల మెగ్నీషియం సల్ఫేట్ వేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ట్రైకోడెర్మా విరిడి 10 కిలోలు, 50 కిలోల వేపపిండితో కలిపి పొలం అంతా కలియదున్నితే మొక్కలకు కాయకుళ్లు తెగులు ఆశించకుండా నివారించవచ్చు.
- విత్తనానికి, విత్తనానికి మధ్య 13 నుంచి 15 సెంటీమీటర్ల దూరం ఉండాలి.

నీటి పారుదల:

దోస పంటకు నీరు తక్కువైనా, నీరు ఎక్కువైనా నష్టమే. డ్రిప్ పద్ధతిలో నీరు అందించడం చాలా అవసరం. అవకాశం లేదంటే నీటిని కేవలం కాల్వల ద్వారా మాత్రమే ఇవ్వాలి. వాతావరణాన్ని బట్టి భూమిని బట్టి వారానికి 3నుంచి 4 తడులు ఇవ్వాల్సి ఉంటుంది. వేసవిలో అయితే నీటిని రోజూ ఇవ్వాల్సి ఉంటుంది. దోస పంటలో 90 శాతానికిపైగా నీరే ఉంటుంది. కాయలు తెంపే సమయంలో పంట నీటి ఎద్దడికి గురికాకుండా చూసుకోవాలి.

సస్యరక్షణ: చిన్న దోసకాయలు ఎక్కువగా ఎగుమతి అవుతున్నందున పురుగు మందులను మాత్రమే నిర్ణయించిన సమయంలో పిచికారి చేయాలి. పురుగు మందులను సాయంత్రం వేళల్లో నాలుగు గంటల తర్వాత మాత్రమే పిచికారి చేయాలి.

- రసం పీల్చే పురుగు నివారణకు డిసిన్ 1ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కాయతొలుచు పురుగు నివారణకు లానెట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- బూజు తెగులు నివారణకు రిడోమిల్ 2 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుకుళ్ల, పండుకుళ్లు తెగులు నివారణకు బావిస్టిన్ ఒక ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ఊతం ఏర్పాటు: పంట నాటిన 15 నుంచి 20 రోజుల లోపు ఏడు అడుగుల పొడవుగల కర్రలను ప్రతి 10 నుంచి 12 అడుగులకు ఒకటి చొప్పన బోదెలమీద నాటుకుని తీగలను పురికొసల సాయంతో ఊతం ఏర్పాటు చేసుకోవాలి. ఈ విధంగా ఊతం ఏర్పాటు చేసుకుని పంటను పండించడం వల్ల గాలి, వెలుతురు రావడమే గాక కాయలకు మట్టి బురద అంటకుండా ఉంటుంది.

అల్పపీడనంపైనే ఆశలు!

- ఆకాశం వైపు జాలిగా చూస్తున్న రైతులు

విజయనగరం గంటస్తంభం: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల అవర్తనం అల్పపీడనంగా మారుతుందా? మారితే మనకు వర్షాలు పడతాయా? ఇదే జిల్లా రైతుల్లో చర్చ. ఈ మూలంగానైనా వర్షాలు పడితే పంటలు పండుతాయని వారంతా ఆశపడుతున్నారు. మరి వరుణుడు కరుణిస్తాడో లేదో చూడాలి. బంగాళాఖాతంలో కొన్ని రోజులుగా ఉపరితల అవర్తనం ఉంది. ఫలితంగా జిల్లాలో పలుచోట్ల వర్షాలు మోస్తరుగా కురుస్తున్నాయి. అయితే ఎక్కడా చెప్పుకోదగ్గ రీతిలో కురవక పంటలకు భరోసా కలగలేదు. ముఖ్యంగా వరి సాగు చాలా వరకూ జరగడం లేదు. అప్పుడప్పుడు పడుతున్న వర్షాలకు ఉభాలు చేస్తున్నా పంట పండటం వరుణుడి దయపైనే ఆధారపడి ఉంది. చెరువుల్లో నీరు లేకపోవడం, ప్రాజెక్టుల్లో సైతం ఆశించినస్థాయిలో నీరు నిల్వ కనిపించకపోవడమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో గట్టిగా రెండు, మూడురోజులు వర్షాలు పడితే పంటల సాగుకు పరిస్థితులు పూర్తిగా అనుకూలిస్తాయని రైతులు ఆశిస్తున్నారు.



కొద్దిపాటి వానలకే ఊపందుకున్న నాట్లు

రక్షిత నీరూ గగనమే!

- ప్రభుత్వ పాఠశాలల్లో మోటార్లు ఉన్నా...
- విద్యార్థులకు తప్పని తాగునీటి కష్టాలు
- స్పందించని పాలకులు
- పట్టించుకోని అధికారులు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తాగేందుకు రక్షిత నీరూ లభించడం లేదు. పాఠశాలల్లో తాగు నీటి కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న పాలకులు ఎక్కడ రక్షిత నీరు అందిస్తున్నారో చెప్పాలి. రూ.లక్షలు ఖర్చు చేసి పాఠశాలల్లో వేసిన బోర్లు మరమ్మతులకు గురై బోరుమంటున్నాయి. దీంతో విద్యార్థులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు.


ప్రాథమిక పాఠశాలలో బోరు మోటారు పనిచేయకపోవడంతో చేతిబోరు నీటినే వాడుతున్న విద్యార్థులు


జన్నివలసలో మోటారు పనిచేయక నిరుపయోగంగా ఉన్న బోరు

రామభద్రపురం(బొబ్బిలి): జిల్లాలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో మోటార్లు ఉన్నా ..తాగునీరు అందని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు తాగునీటికి తంటాలు పడుతున్నారు. పాఠశాలల్లో తాగునీటి కల్పన తప్పనిసరని సుప్రీంకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలిచ్చినా అదికాస్త తుంగలో తొక్కే ప్రయత్నంలో కొన్ని పాఠశాలల్లో మాత్రమే తూతూ మంత్రంగా తాగునీటి బోర్లు తవ్వుతున్నారు. స్వచ్ఛ మిషన్ వారు స్పెషల్ డెవలప్‌మెంటు పథకం నిధులతో బోర్లు తవ్వి, మోటారు వేయడానికి వెన్నెల కన్‌స్ట్రక్షన్స్ హైదరాబాదు వారికి నామినేషన్ కింద ఈ కాంట్రాక్టర్‌ను అప్పగించింది. వీరు జిల్లాలో 1418 పాఠశాలలకు నీటి వసతి కల్పించాల్సి ఉండగా 900 పాఠశాలలకు మాత్రమే నీటి వసతి కల్పించారు. వీటిలో పలు పాఠశాలల్లో బోరు, మోటార్లు వివిధ కారణాలతో పని చేయడం లేదు. బోరు తవ్వి, మోటారు, పైపులు, సింటెక్స్ ట్యాంక్ వేయడానికి రూ.లక్షా 20వేలు, బోరు తవ్వి మోటారు లేకుండా ట్యాంకు, పైపులు వేయడానికి రూ.55 వేలు, బోరు కాకుండా మోటారు, ట్యాంకు, పైపులు, ట్యాపులు వేయడానికి రూ.30 వేలు చొప్పున్న ప్రతిపాదనలు పంపించారు. వీటికి కొన్ని రూ.లక్షలు వెచ్చించి బోర్లు, మోటార్లు వేయించింది. ఇందులో భాగంగానే రామభద్రపురం మండలంలో 20 పాఠశాలలకు తాగునీటి సౌకర్యం కల్పించారు.

ఎవ్వరికీ చెప్పకుండానే...

ఈ బోర్లు ఏప్రిల్ నెలలో పాఠశాలకు వేసవి సెలవులు ఇచ్చే సమయంలో వేయడమే కాకుండా, వేసేటప్పుడు కనీసం విద్యాశాఖకుగాని, పాఠశాలకు సంబంధించిన హెచ్‌ఎంకుగాని తెలియజేయలేదు. వేసిన వాటిలో కొన్ని పాఠశాలల్లో పరిస్థితి బాగున్నా... జన్నివలసలో మోటారు పని చేయని పరిస్థితి, వేసిన తరువాత ఒక్క రోజు కూడా నీరు రాలేదు. మూలసెలగాంలో బోరు లారీ వెళ్లదని, ఎస్.సీతారాంపురంలలో ఏమైందో గానీ నీరు పడలేదని వదిలేశారు. అధికారులకు పలుమార్లు తెలియజేసినా పట్టించుకోలేదని ఆయా పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇక్కడ బోరు నీరే శరణ్యం అవుతుంది. విద్యార్థులందరూ వాడుకు నేందుకు చేతిబోరు పైనే ఆధార పడుతున్నారు. మధ్యాహ్న బోజనం సమయంలో తాగేందుకు ఇళ్ల నుంచి సీసాలతో నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. సుప్రీం కోర్టు ప్రత్యేక బృందం కూడా పాఠశాలలోని మౌలిక వసతులు ఎలా ఉన్నాయో పర్యవేక్షించారు. అయినా పాఠశాలలోని సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. భోజన సమయంలో తాగడానికి ఇంటి దగ్గర నుంచి సీసాలతో మంచినీటిని తెచ్చుకుంటున్నామని విద్యార్థులు చెబుతున్నారు. మా పిల్లలు శుద్ధి లేని బోరు నీరు తాగి అనారోగ్యం పాలైతే ఎవరు బాధ్యులని ఆందోళన చెందుతున్నారు.

ఇంటి నుంచి సీసాలతో తెచ్చుకుంటున్నాం...



తాగడానికి ఇంటి నుంచి సీసాలతో నీరు తెచ్చుకుంటున్నాం. బాత్‌రూంలు వాడ కానికి బోరు నుంచే నీరు తెచ్చుకుంటున్నాం. బోరు నుంచి తెచ్చుకోవడానికి కష్టంగా ఉంది. అధికారులు మోటారు బాగు చేస్తే బాగుంటుంది.

–కె.కళ్యాణి, 4వ తరగతి, జన్నివలస

ఫిర్యాదు చేసినా...



మోటారు వేసిన వారికి రెండుమూడు సార్లు ఫిర్యాదు చేసినా వారు స్పందించలేదు. ఏప్రిల్ 23న బోరు వేసి మోటారు బిగించారు. ఒక్క రోజు కూడా నీరు వాడ లేదు. వెంటనే మీటరు దగ్గర బోర్డు కాలిపోయింది. దీంతో మోటారు వేయడం మానేశాం.

–వేణు, ప్రధానోపాధ్యాయుడు, జన్నివలస

పరిశీలిస్తాం...



పాడైన మోటార్లును బాగు చేసి పని చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. ఇంతవరకైతే ఏ విధమైన ఫిర్యాదు రాలేదు. వెంటనే స్పందించి రెండవ విడతలో అన్ని పాఠశాలలకు నీటి సదుపాయం కల్పిస్తాం.

–ఎన్.మునిశేఖర్, ఎస్ఎస్ఏ ఈఈ, విజయనగరం

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా హైమావతి


గంటాహైమావతి


అప్పారావు

విజయనగరం ఫోర్ట్: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా జిల్లాలోని సాలూరుకు చెందిన గంటా హైమావతి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. హైమావతి 2003లో అరుకులో ఉన్న నేచర్ సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్‌గా విధుల్లో చేరి 2004 వరకు అదే హోదాలో పనిచేశారు. తరువాత 2007వరకు నేచర్ సంస్థలో ప్రాజెక్టు కో–ఆర్డినేటర్‌గా పని చేశారు. 2007 నుంచి 2011వరకు అదే సంస్థ ప్రాజెక్టు ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2011 నుంచి ఇప్పటి వరకు నేచర్ సంస్థ కార్యదర్శిగా, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆమె రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. హైమావతి నియామకం పట్ల నేచర్ సంస్థ పీడీ ఎస్.బాలరాజు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని హైమావతి చెప్పారు. బాలల సంక్షేమం, విద్య, ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా పాటు పడతానని చెప్పారు.

సభ్యునిగా అప్పారావు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యునిగా జిల్లాకు చెందిన కేసలి అప్పారావు నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పని చేస్తున్నారు.

కలెక్టర్ చైర్మన్‌గా జంతు సంక్షేమ కమిటీ



- కొండ వెలగాడలో రూ.50లక్షల ఉపాధి నిధులతో గోశాల
- కమిటీ నిర్ణయం

సాక్షి ఎఫెక్ట్..

విజయనగరం కంటోన్మెంట్: నూతనంగా ఏర్పాటయిన జంతు సంక్షేమ కమిటీ నిర్ణయం ప్రకారం నెల్లిమర్ల మండలం కొండవెలగాడలో కేటాయించిన మూడెకరాల స్థలంలో రూ.50లక్షల ఉపాధి హామీ నిధులతో గోశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివేక్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పశువుల అక్రమ రవాణా, పశు మాంస వ్యాపారాలపై సాక్షి దినపత్రికలో వరుసగా వచ్చిన ఘోరాతి ఘోరం, అడగలేవనే కదా! అన్న శీర్షికలతో పాటు పశుమాంసం తరలింపు వంటి ఘటనలపై వరుసగా వచ్చిన కథనాలకు జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈ సందర్భంగా జిల్లా నుంచి ఇతర జిల్లాలకు తరలిస్తున్న పశువుల అక్రమ రవాణాపై నిఘా వేసినట్టు కలెక్టర్ తెలిపారు. జంతు సంక్షేమ కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జెడ్పీ సీఈఓ, ఎస్పీలు ఉపాధ్యక్షులుగా, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ సభ్యులు అనధికార ప్రెసిడెంట్లుగానూ, పశు సంవర్ధక శాఖ జేడీ గౌరవ కార్యదర్శిగా, జంతు సంక్షేమ సంఘ సభ్యుడు కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు. సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్న ఇద్దరు, జిల్లా అటవీ శాఖాధికారి, రవాణా శాఖాధికారి, వాణిజ్య పన్నుల అధికారి, మార్కెటింగ్ ఏడీ, కేంద్ర జంతు సంక్షేమ సంఘం సభ్యుడు, డీపీఓ, మున్సిపల్ కమిషనర్, జిల్లా పౌరసంబంధాల అధికారి, డీఈఓలు సభ్యులుగా వ్యవహరిస్తారు. కలెక్టర్ నామినేట్ చేసిన వారిద్దరు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. అలాగే గడిచిన రెండేళ్లలో 2676 కేసులను నమోదు చేసి రూ.55.39లక్షల కాంపౌండ్, కుందాల ఫీజుల కింద ప్రభుత్వానికి జమ చేసినట్టు తెలిపారు. పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న 500 పందులను 15 కి.మీల దూరంలో విడిచిపెట్టి పెంపకందారులకు నోటీసులు జారీ చేశామన్నారు. అలాగే సాలూరు, విజయనగరం మున్సిపాలిటీల్లో 1032 కుక్కలకు, బ్లూక్రాస్ సొసైటీ ద్వారా వంద కుక్కలకు సంతాన నిరోధక చికిత్సలు నిర్వహించినట్టు తెలిపారు.

మంత్రి బర్తరఫ్‌కు డిమాండ్

విజయనగరం ఫోర్ట్:

దళితుల పట్ల అనుచితంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెంకి ఇజ్రాయిల్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార మదంతో, అగ్రకుల అహంకారంతో ఆదినారాయణరెడ్డి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న దళితుల సమస్యలు పరిష్కరించకుండా కనీసం అవగాహన లేకుండా ప్రవర్తించిన ఇటువంటి మంత్రుల వల్ల ప్రభుత్వానికి ముప్పు వాటిల్లితుందన్నారు. రాష్ట్రంలో ఉన్న దళితులు అందరు ఏకమై కన్నెర్ర చేస్తే రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందో ఆలోచించుకోవాలని హెచ్చరించారు.

జిల్లాకు స్వచ్ఛ విద్యాలయ జాతీయ పురస్కారాలు

- అభినందించిన కలెక్టర్ వివేక్‌యాదవ్


పురస్కారం సాధించిన కొత్తవలస మండలం ముసిరాం ఎంపీయూపీ స్కూల్

విజయనగరం అర్బన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన విద్యాలయాలకు జాతీయ స్థాయిలో ఇచ్చే స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు ఈ ఏడాది జిల్లాకు రెండు దక్కాయి. ఏడాది పాటు పరిశుభ్రతను పాటించడంలో ఉత్తమ ప్రమాణాలను పాటించినందుకు జిల్లాలోని కొత్తవలస మండలం ముసిరాం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు, డెంకాడ మండలం అక్కివరం మోడల్ స్కూల్‌కి ఈ పురస్కారాలు లభించాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారాన్ని జిల్లా సర్వశిక్షా అభియాన్ కార్యాలయానికి, సంబంధిత పాఠశాలకు మెయిల్ ద్వారా శుక్రవారం సమాచారం అందింది. పురస్కారంతో పాటు ఎంపికైన సంబంధిత పాఠశాలకు రూ.50,000 నగదు బహుమతిని ప్రధానమంత్రి చేతుల మీదుగా అందివ్వనున్నట్టు పేర్కొన్నారు.

కలెక్టర్ అభినందనలు

జాతీయ స్థాయిలోని ప్రతిష్టాత్మక స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని సాధించుకున్న రెండు పాఠశాలలకు కలెక్టర్ వివేక్ యాదవ్, డీఈఓ ఎస్.అరుణకుమారి, ఎస్ఎస్ఏ పీఓ ఎస్.లక్ష్మణరావు అభినందనలు తెలిపారు. పురస్కారాల సమాచార తెలిసిన వెంటనే సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులకు, జిల్లా స్థాయి పర్యవేక్షణ విద్యాశాఖ అధికారులకు ఈ మేరకు అభినందనలు తెలిపారు. జిల్లాలోని పాఠశాలల నిర్వాహకులంతా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



కేంద్రాస్పత్రిలోని క్యాజువాలిటీలో ఆక్సిజన్ తీసుకుంటున్న రోగి

సాక్షి ఫోకస్

లబ్ డబ్.. లబ్ డబ్...

ప్రాణాపాయ పరిస్థితిలో ఊపిరి స్తంభిస్తుంది. శ్వాస అందక గుండె కొట్టుకుంటుంది. ప్రాణవాయువు అందకపోతే ప్రాణమే పోతుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో అదే జరిగింది. ముక్కుపచ్చలారని చిన్నారుల్ని బలి తీసుకుంది. విజయనగరం కేంద్రాస్పత్రిలో కేవలం రెండే వార్డుల్లో ప్రాణవాయువు సౌకర్యం ఉంది. సాలూరు ప్రభుత్వాస్పత్రిలో తీవ్ర కొరత ఉంది. ప్రాణవాయువు సరఫరాలో మెరుగైన విధానం అమలవకపోతే నిండు ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. - సాక్షి నెట్‌వర్క్

- రెండు వార్డుల్లోనే సెంట్రల్ ఆక్సిజన్
- కొన్ని పడకలకే పరిమితం
- జిల్లా కేంద్రాస్పత్రిలో రోగుల పాట్లు
- సాలూరు పీహెచ్‌సీలో ఆక్సిజన్ కొరత

రెండు వార్డుల్లోనే సెంట్రల్ ఆక్సిజన్



కేంద్రాస్పత్రిలోని పిల్లల వార్డులో ఒకే ఒక్క ఆక్సిజన్ సిలిండర్

విజయనగరం ఫోర్ట్: విజయనగరం కేంద్రా... 200 పడకలున్నాయి. రోజూ 1300 నుంచి... వరకు ఓపీ ఉంటుంది. ఇన్‌పేషెంట్లు 180 నుం... మంది వరకు ఉంటారు. కేంద్రాస్పత్రిలో క్యా... టీ, ఎమర్జెన్సీ, మహిళలు, పురుషుల శస్త్రచి...

పదిమందికే ప్రాణవాయువు

• సరిపోని సిలిండర్లు • సాలూరు సీహెచ్‌సీలో కొరత



ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్

సాలూరు రూరల్: సాలూరు సీహెచ్‌సీలో ఆక్సిజన్ నిల్వలు తగు స్థాయిలో లేవు. కేవలం నాలుగు ఆక్సిజన్ సిలిండర్లు, రెండు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌లు ఉన్నాయి.వీటితో సుమారు ఒకేసారి 10 మందికి మాత్రమే ఆక్సిజన్ అందించే అవకాశం ఉంది. విద్యుత్ సరఫరా లేకపోతే కాన్సన్‌ట్రేటర్‌లు పనిచేయవు. ఈ సీహెచ్‌సీకి సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల నుంచి అధికంగా రోగుల తాకిడి ఉంటుంది. ప్రసవ సమయంలో అవసరమైతే తల్లీబిడ్డలకు, క్షతగాత్రులకు ఆక్సిజన్ అందించాల్సి ఉంటుంది. సీహెచ్‌సీకి 16 ఆక్సిజన్ సిలిండర్లు కావాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని వైద్యుడు డాక్టర్ రామ్మూర్తి తెలిపారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సదుపాయం లేక జూలై 24న బాగువలస గ్రామానికి చెందిన చింతాడ చిన్నమ్మలు మృతి చెందడం తెలిసిందే.



సాలూరు సీహెచ్‌సీ ఆపరేషన్ థియేటర్‌లో ఆక్సిజన్ సిలిండర్



ఎస్.కోట సీహెచ్‌సీలో ఆక్సిజన్ సిలిండర్లు



బొబ్బిలి సీహెచ్‌సీలో ఆక్సిజన్ సిలిండర్లు

బొబ్బిలి రూరల్, బాడంగి, శృంగవరపు కోట: బొబ్బిలి సీహెచ్‌సీలో ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది. ఆస్పత్రిలో రోజూ ఓపీ దాదాపు 150 నుంచి 200 వరకు ఉంటుంది. సగటున రోజూ 2, 3 శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. రెండు శస్త్రచికిత్సల థియేటర్లలో 16 ఆక్సిజన్ సిలిండర్లు, రెండు యంత్రాలున్నాయి. ఎనిమిది సిలిండర్లలో ఆక్సిజన్ అయిపోగానే వాటిని విశాఖలో నింపి తీసుకొస్తారు. అంబులెన్స్‌లో ఓ సిలిండర్ అందుబాటులో ఉంది. శస్త్రచికిత్స అవసరమైతే అర్ధగంట లేదా గంట మాత్రమే ఆక్సిజన్ సిలిండర్ వాడతారు. ఒకటి 24 గంటల వరకు సరిపోతుంది. ఆస్పత్రిలో సరిపడినన్ని ఆక్సిజన్ నిలవ్వలున్నట్టు వైద్యాధికారి డాక్టర్ జి.శశిభూషణ రావు తెలిపారు.

ఆక్సిజన్ నిల్వలు పుష్కలం

బాడంగి సీహెచ్‌సీలో..

బాడంగి సీహెచ్‌సీలో 14 ఏ–టైప్, 5బీ–టైప్ ఆక్సిజన్ సిలెండర్లున్నాయి. వీటిని గర్భిణుల ప్రసవ సమయం, సిజేరియన్ శస్త్రచికిత్సలు, ఆస్తమా, ఊపిరితిత్తుల రోగులకు వినియోగిస్తారు. మొత్తం 19 సిలిండర్లలో 9 ఖాళీ కాగానే తిరిగి నింపించి తీసుకొస్తారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలిండర్ల కొరత లేదని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.కల్యాణిదేవి తెలిపారు.

ఎస్.కోట సీహెచ్‌సీలో..

ఎస్.కోట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో 90 పడకలున్నాయి. ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలెండర్ల కొరత లేదు. నెలకు సుమారు 10 నుంచి12 ఆక్సిజన్ సిలిండర్ల వరకు వినియోగిస్తున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ త్రినాథరావు తెలిపారు. ఆపరేషన్ థియేటర్‌లో నాలుగు, క్యాజువాలిటీలో 1, న్యూబోర్న్ కేర్ యూనిట్‌లో 1 చొప్పున వాడతామన్నారు. ఆస్పత్రిలో 16 వరకు ఉంచుతామని, నెలలో రోగుల అవసరాన్ని బట్టీ తెప్పిస్తుంటామన్నారు.



అదికూడా కొన్ని పడకలకే పరిమితం
మిగతా వార్డుల్లో సిలిండర్లే దిక్కు
వార్డుకు ఒక్కటే కేటాయింపు
జిల్లా కేంద్రాస్పత్రిలో రోగుల అవస్థలు



‘ఊపిరాడని’ ఆస్పత్రి

మెడికల్, ఆరోగ్యశ్రీ, పిల్లలు, బర్నింగ్, మానసిక, ఎస్ఎన్‌సీయూ, డయేరియా తదితర వార్డు లున్నాయి.

రెండు వార్డుల్లోనే సదుపాయం

కేంద్రాస్పత్రిలోని క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ వార్డుల్లో మాత్రమే సెంట్రల్ ఆక్సిజన్ ఉంది. అది కూడా అన్ని పడకలకు ఏర్పాటు చేయలేదు, క్యాజువాలిటీలో ఆరు పడకలుంటే నాలుగు పడకలకు ఈ సౌకర్యం ఉంది. ఎమర్జెన్సీ వార్డులో 13 పడకలుంటే 8 పడకలకు సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ ఉంది. మిగతా వాటికి లేదు. ఒకేసారి క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ రోగులకు అవసరమైతే సాధారణ సిలిండర్లనే పెట్టాల్సి వస్తోంది

ఒక్క సిలిండర్‌తో అవస్థలు

...స్పత్రిలో ... 1500 ...చి 200 ...్యాజువాలి ...కిత్సలు,

క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ వార్డు మినహా మిగిలిన వార్డుల్లో ఒకే ఒక్క 10 లీటర్ల సామర్థ్యం ఉన్న సిలిండ ర్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో ఒకే సారి ఇద్దరు, ముగ్గురికి ఆక్సిజన్ పెట్టాల్సి వస్తే ఇబ్బం దే.

రెండు రకాల సిలిండర్లు

కేంద్రాస్పత్రిలో సెంట్రల్ ఆక్సిజన్‌కు ఆక్సిజన్ అందించే 47 లీటర్ల సామర్థ్యమున్న సిలిండర్లు 9 ఉన్నాయి. పది లీటర్ల సామర్థ్యమున్న సిలిండర్లు 43 ఉన్నాయి. సెంట్రల్ ఆక్సిజన్‌ను రోజుకు 5 నుంచి 8 మంది వరకు వినియోగిస్తారు. ఆక్సిజన్ నిమిత్తం కేంద్రాస్పత్రిలో నెలకు రూ.30 వేల వరకు ఖర్చు చేస్తారు.

ఘోషాస్పత్రిలో..

ఘోషాస్పత్రిలో నవజాతి శిశువుల ప్రత్యేక సంరక్షణ కేంద్రం (ఎస్ఎన్‌సీయూ) ఉంది. ఇందులో నవజాతి శిశువులకు చికిత్స అందిస్తారు. ఇక్కడ సెంట్రల్ ఆక్సి జన్ విధానం ఉంది. 47 లీటర్ల సామర్థ్యమున్న 20 సిలిండర్లున్నాయి. ఇక్కడ నెలకు ఆక్సిజన్ సిలిండర్ల కోసం రూ.30 వేల వరకు ఖర్చు చేస్తారు. ఘోషాస్ప త్రిలో 150 పడకలున్నాయి. ఓపీ 500 నుంచి 600 వరకు ఉంటుంది. ఇన్‌పేషెంట్లు 140 మంది నుంచి 150 మంది వరకు ఉంటారు.

ఆక్సినేటర్లతో అండ

పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో సౌకర్యం ● ఆక్సినేటర్లతో తగ్గిన సిలిండర్ల వినియోగం

పార్వతీపురం టౌన్: పార్వతీపురం ఏరియా ఆస్ప త్రి పరిధిలో వివిధ రకాల ఆక్సిజన్ సిలిండర్లు 51 వరకు ఉన్నాయి. ఇవి కాకుండా అయిదు ఆక్సినే టర్లు అందుబాటు ...లో ఉన్నాయి. రోగి ...ద్దకే ఆక్సినేటర్లను ...సుకెళ్లి విద్యుత్ ఆధా ...గా ఆక్సిజన్‌ను ...స్తున్నారు. ఇవి ...క ఆక్సిజన్ ...డర్ల వినియోగం ...వరకు తగ్గింది. గతం ...5 రోజులకోసారి ... పెట్టాల్సి వచ్చేది.



సెంట్రల్ ఆక్సిజన్ విధానం

ఆక్సినేటర్లు అందుబాటులోకి వచ్చాక నెలరోజులకోసారి.. అంతకంటే ఎక్కువ సమయం ఇండెంట్ పెట్టడానికి సమయం సరిపో తుంది. గతంలో ఆక్సిజన్ సరఫరా చేసే సంస్థ సజావుగా పంపకపోవ డంతో ఇబ్బందులు తలెత్తేవి. ప్రస్తుతం విశాఖపట్నం జిల్లా పర వాడ వద్ద ఉన్న సంస్థ ఇండెంట్ పెట్టిన రోజే సరఫరా చేస్తుండ టంతో ఆక్సిజన్ కొరత లేదు.

పార్వతీపురం ఏరియా ఆస్పత్రి

రోజూ ఆక్సిజన్ వినియోగం	20మంది
నవజాత శిశువులు	10మంది
ఆస్పత్రిలో సిలిండర్ల సంఖ్య	51
అందుబాటులో ఉన్న ఆక్సినేటర్లు	5



సిలిండర్ ద్వారా నేరుగా ఆక్సిజన్



ఏరియా ఆసుపత్రిలో ఆక్సినేటర్‌తో ఆక్సిజన్ అందుకుంటున్న నవజాత శిశువు

సెకెండ్ ‘హ్యాండిస్తారు’.. జాగ్రత్త



అమ్మకానికి సిద్ధంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు

ఉరుకులు పరుగుల జీవితంలో ద్విచక్ర వాహనాల వినియోగం పెరిగింది. ఆర్థిక స్తోమత ఉన్నవారు కొత్తవి కొంటే.. సామాన్యులు పాత వాహనాలను కొంటున్నారు. స్వల్ప మరమ్మతులు చేయించి వినియో గిస్తున్నారు. అలాంటి వారికోసమే ప్రత్యేక షోరూమ్‌లు వెలిశాయి. చవగ్గా దొరుకుతుందని కొనేస్తే అడ్డంగా దొరికిపోతారు. దొంగ వాహనాలు అమ్మేవారూ ఉన్నారు. జాగ్రత్తగా వ్యవహరించకపోతే మీ వాహనానికే కాదు.. చేతికి కూడా చమురు వదులుతుంది.

\- విజయనగరం మున్సిపాలిటీ

- మారు అమ్మకం వాహనాలతో బహుపరాక్
- చోరీ చేసి అమ్ముతున్న ప్రబుద్ధులు
- పోలీసులకు పట్టుబడితే చిక్కులు
- అన్నీ పరిశీలించాకే కొనాలి

ఇటీవల కాలంలో చోరీ చేసిన బైకు లను తక్కువ ధరకు అమ్మే ముఠాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయి. వీటి వలలో పడుతున్న సామాన్యులు తక్కువ ధరకు దొరికిందని సంబరపడి వాహనాలను కొంటున్నారు. పోలీసుల తనిఖీల్లో అది చోరీ వాహనమని తేలాక అవాక్కవుతున్నారు. సెల్‌ఫోన్లు, ఇతర వస్తు వుల కొనుగోళ్లలోనూ ఇదే చేదు అనుభవం కొనుగోలుదారులకు ఎదురవుతోంది.

మోసపోతున్న గ్రామీణులు

ఇటీవల కాలంలో సెకండ్ హ్యాండ్ బైకుల అమ్మకాలు చురుగ్గా సాగుతున్నాయి. కొందరు వ్యాపారులు ప్రత్యేకంగా సంస్థ లను ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు వ్యక్తులు కూడా ఈ తరహా వ్యాపారం చేస్తు న్నారు. కానీ అపరిచితుల వద్ద వాహనాలను కొనేముందు అప్రమత్తంగా వ్యవహరించక పోతే ఇక్కట్లు తప్పవని పోలీసులు హెచ్చ రిస్తున్నారు. గ్రామీణులు ఎక్కువగా ఈ ఉచ్చులో పడుతున్నారు.

కొనేముందు ఇవి పరిశీలించండి

- పాత వాహనాలను కొనుగోలు చేసేవారు వాటి అసలు రిజిస్ట్రేషన్ కార్డును కచ్చితంగా తీసుకోవాలి.
- కార్డుపై ఉన్న ఇంజన్, చాసిస్ నంబర్లను వాహనంపై ఉన్న సంఖ్యలతో సరిచూసుకోవాలి. వీటిలో తేడాలుంటే కొనుగోలు చేయకూడదు.
- అన్నీ సరిపోతే అసలు రిజిస్ట్రేషన్ కార్డును కొను గోలుదారు పేరిట బదిలీ చేయించుకోవాలి.
- ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం వల్ల అన్ని రంగాల్లో నకి లీలుంటున్నాయి. అసలుకు ఏ మాత్రం తేడా లేకుండా నకిలీ రిజిస్ట్రేషన్ కార్డు తయారుచేసే సౌకర్యాలు కూడా అందుబాటులోకి వచ్చాయి.
- అసలు ధ్రువీకరణ పత్రాలను పోలిన నకిలీవి కూడా ఉంటున్నాయి. అందుకే సీబుక్‌లో నంబర్లు సరిపోయినా ఓ మారు సరిచూసుకుని వాహన హక్కులను తమపేరుపై తక్షణమే బదిలీ చేయించుకోవాలి.
- ద్విచక్రవాహనంపై ఇంజన్, చాసిస్‌పై సంఖ్యల్లోనూ టాంపరింగ్ చేసేవారున్నారు. ఇందులో సంఖ్యను మార్పు చేసి డూప్లికేట్ పత్రాలు సృష్టించి వాహనాలను అమ్మే వారున్నారు.



వాహనాల రికార్డులను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ధ్రువపరచుకున్నాకే కొనాలి

పాత వాహనాలను కొనేముందు వ్యక్తి నమ్మకస్తుడా? కాడా? అన్నది ధ్రువపరచుకోవాలి. వాహనం అస లు సీబుక్‌ను చూసి దానిపై సంఖ్యలను వాహనంపై ఉన్న సంఖ్యలతో సరిపోల్చుకోవాలి. లేకుంటే చిక్కులు తప్పవు. తక్షణమే రవాణా శాఖ కార్యాలయంలో ధ్రువ పత్రాలను బదిలీ చేయించుకోవాలి.

\- ఎ.జానీ, మెకానిక్, బాలాజీ కూడలి, విజయనగరం

కలెక్టరేట్‌లో దారి మూసివేత



కలెక్టరేట్ వెనుక మూసేసిన దారి

విజయనగరం కంటోన్మెంట్:

సుమారు మూడున్నర దశాబ్దాలుగా ఉన్న కలెక్టరేట్ ప్రహరీ, కలెక్టర్ బంగ్లా మధ్య ఉన్న దారిని ఇటీవల మూసేయడంతో ఉద్యోగులకు ఇక్కట్లు మొదలయ్యాయి. అడ్డుదారిగా పలువురు కలెక్టర్లు కూడా వినియోగించిన ఈ దారిని ఇప్పుడు మూసేయడంతో పలువురు అధికారులు, ఉద్యోగులు, డఫేదార్లు, అటెండర్లు ప్రధాన గేట్ల నుంచి హైవే మీదుగా కలెక్టర్ బంగ్లాకు వెళ్లాల్సి వస్తోంది. కలెక్టరేట్‌లోని ఉన్న శాఖలన్నీ జిల్లా కలెక్టర్‌ను కలవాల్సి వస్తే కాంపౌండ్ వాల్‌కు వెనుక భాగంలో ఓ దారి ఉండేది. కలెక్టరేట్ భవన నిర్మాణం నుంచి ఈ సౌకర్యం ఉండేది. అధికారులయినా, ఉద్యోగులయినా అత్యవసరంగా వచ్చే కలెక్టర్ పిలుపునందుకుని ఫైళ్లు తీసుకుని త్వరగా వెళ్లేందుకు ఈ దారి ఎంతో అనువుగా ఉండేది. ఇప్పుడు అటువంటి అవసరాలకు త్వరగా వెళ్లాలంటే మెయిన్ రోడ్డుగుండా వెళ్లాల్సిందే! ఇటీవల మరమ్మతులు చేసిన తరువాత అధికారుల ఆదేశం ప్రకారం కలెక్టరేట్ ప్రహరీకి ఆనుకుని బంగ్లా వైపు ఉండే తోవను కప్పేశారు. దీంతో ఉద్యోగులు, అధికారులకు అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.

నిలిచిన బ్లడ్ కాంపొనెంట్ సేవలు



జిల్లాకేంద్రాస్పత్రిలో ఉన్న బ్లడ్ కాంపొనెంట్ యూనిట్

- మూడేళ్లుగా భర్తీకాని సిబ్బంది
- సిబ్బంది కొరతతో నిలిచిన సేవలు
- అవస్థలు పడుతున్న రోగులు

విజయనగరం ఫోర్ట్:

జిల్లా కేంద్రాస్పత్రిలో కీలకమైన పోస్టుల భర్తీ విషయంలో సర్కారు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీనివల్ల ఆపద సమయంలో ఉన్న వారికి సకాలంలో రక్తం, ప్లేట్ లెట్స్, ప్లాస్మా, ప్యాకెట్ సెల్స్ అందించేందుకు ఏర్పాటు చేసిన బ్లడ్ కాంపొనెంట్ యూనిట్ నిర్వహణ నిలిచిపోయింది. మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది తప్ప సిబ్బందిని నియమించిన పాపాన పోలేదు.





రక్తాన్ని వేరు చేసే పరికరాలు

2013లో కేంద్రాస్పత్రిలో బ్లడ్ కాంపొనెంట్ యూనిట్‌ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏడాది పాటు యూనిట్ బాగానే నిర్వహించారు. దీనిని ప్రారంభించక ముందు కేవలం రక్తం మాత్రమే రోగులకు అందించేవారు. బ్లడ్ కాంపొనెంట్ యూనిట్ ప్రారంభించిన తర్వాత రక్తాన్ని ప్లేట్ లెట్స్, ప్లాస్మా, ప్యాకెట్ సెల్స్‌గా వేరు చేసి అందించేవారు.

దీనివల్ల విశాఖపట్నం వెళ్లాల్సిన పరిస్థితి తప్పేది. యూనిట్‌లో ఒక సూపర్ వైజర్, ఒక ల్యాబ్ టెక్నీషియన్ పనిచేసేవారు. మూడేళ్ల క్రితం వీరిద్దరూ మానేశారు. అప్పటినుంచి ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదు.

ప్లేట్‌లెట్స్‌కోసం విశాఖ వెళ్లాల్సిందే...

ప్రస్తుత పరిస్థితుల్లో మలేరియా, టైపాయిడ్, డెంగీ వంటి వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. డెంగీ రోగులకు ప్లేట్ లెట్స్ తగ్గిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో రోగులకు సకాలంలో ప్లేట్ లెట్స్ ఎక్కించాలి. లేదంటే రోగి ప్రాణాలకే ప్రమాదం. అదేవిధంగా అగ్నిప్రమాదంలో గాయపడ్డవారికి ప్లాస్మా ఎక్కిస్తే గాయాలు త్వరగా నయం అవుతాయి. హెచ్‌బీ 2, 3గ్రాములు ఉన్న వారికి ప్యాకెట్ సెల్స్ ఎక్కిస్తే త్వరగా నయం అవుతాయి. ఇంత ప్రాధన్యం గల బ్లడ్ కాంపొనెంట్ యూనిట్‌పై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఫలితంగా ప్లేట్ లెట్స్ కావాలంటే జిల్లా వాసులు విశాఖపట్నం వెళ్లాల్సి వస్తోంది.

దీనిపై సూపరింటెండెంట్ కె.సీతారామరాజువద్ద సాక్షి ప్రస్తావించగా బ్లడ్ కాంపొనెంట్ యూనిట్‌కు సిబ్బందిని నియమించని మాట వాస్తవమేననీ. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు.

ఆందోళనల నడుమ శంకుస్థాపన

- గిరిజన వర్శిటీ ప్రహరీ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన
- అడ్డుకునేందుకు గిరిజన సంఘాల విఫల యత్నం
- భూములకు పట్టాలిచ్చేవరకూ పనులు చేయనీయమని హెచ్చరిక
- ప్రాణాలైనా ఇస్తాం... పనులు జరగనీయమన్న గిరిజనులు





పనులు నిలిపివేయాలని ఆందోళన చేస్తున్న గిరిజనులు, (ఇన్‌సెట్లో) వర్శిటీ ప్రహరీకి శంకుస్థాపనచేసిన మంత్రి రంగారావు, కలెక్టర్ తదితరులు

కొత్తవలసరూరల్:

మండలంలోని అప్పన్నదొరపాలెం పంచాయతీ తమ్మన్నమెరకల వద్ద నిర్మించనున్న గిరిజన వర్శిటీ ప్రహరీకి శుక్రవారం సాయంత్రం గిరిజనుల ఆందోళనల నడుమ శంకుస్థాపన జరిగింది. తొలుత మంత్రి సుజయకృష్ణరంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎమ్మెల్యే లలితకుమారి అక్కడకు చేరుకోగానే విషయం తెలుసుకున్న గిరిజన సంఘ నాయకులు శంకుస్థాపనను అడ్డుకునేందుకు యత్నించారు. తమకు ప్రభుత్వాధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని కనీస సమాచారం ఇవ్వకుండా... ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఈ పనులు చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మి అప్పలరాజుదొర ప్రశ్నించారు. రాత్రి రాత్రి శంకుస్థాపన నిర్ణయాన్ని తీసుకోవడానికి కారణం గంటాశ్రీనివాసరావు బావమరిదికి కాంట్రాక్టు పనులు అప్పగించడంవల్లేనని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు గిరిజనులకు తెలివిలేదని అవమానిస్తున్నారని మండిపడ్డారు.

డిమాండ్లు తీర్చకుండా పనులు చేయనీయం

ప్రాణ త్యాగానికైనా వెనుకాడబోమనీ... తమ డిమాండ్లు సాధించకుండా ఒక్క ఇటుక కూడా పెట్టనీయమనీ... గతేడాది నవంబర్ 28న పైలాన్ విరగ్గొట్టిన సంఘటనను గుర్తు చేశారు. వర్శిటీకి తాము వ్యతిరేకం కాదని తమకు న్యాయపరంగా ప్రకటించిన హామీలు నెరవేర్చి పనులు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో ఇద్దరు గిరిజన ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీ, జెడ్పీచైర్‌పర్సన్‌తో పాటు గిరిజన నాయకుల్ని కూడా ఆహ్వానించకుండా టీడీపీ వర్గాలతోనే శంకుస్థాపన చేయటం శోచనీయమని ధ్వజమెత్తారు.

గిరిజనులకు న్యాయంచేస్తాం: మంత్రి రంగారావు

రాష్ట్ర విభజనానంతరం ప్రతి జిల్లాలో ఓ విద్యా సంస్థ ఏర్పాటు చేస్తున్నారని, ఇందులో భాగంగా ఇక్కడ గిరిజన వర్శిటీ ఏర్పాటవుతోందనీ, దీనివల్ల గిరిజనుల జీవనోపాధి మెరుగుపడటంతోపాటు, భూమి, ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇళ్ల స్థలాలకోసం భూసేకరణ జరిపి లే అవుట్‌లు వేస్తున్నామని, అభివృద్ధి చేశాకే వాటిని అందిస్తామని చెప్పారు. కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీకి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయాల్సి ఉందని త్వరలోనే రెండు సభల్లో ఆమోదం అయి చట్టం వస్తే వర్శిటీ నిర్మాణం ప్రారంభం అవుతుందని తెలిపారు. భూములు నష్టపోయినవారికి 179 ఎకరాలు, 159 కుటుంబాలకు ఇంటి స్థలాలు సిద్ధంచేశామని, లే అవుట్ జంగిల్ క్లియరెన్స్, రోడ్లు తదితర అంశాలు పూర్తిచేసి అందిస్తామన్నారు. ఎంఎల్‌ఏ లలితకుమరి మాట్లాడుతూ ఇంటిస్థలాలతోపాటు ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ శ్రీనివాసమూర్తి, ప్రత్యేకాధికారి సింహాచలం, తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కోళ్ల రమణమ్మ, ఎంపీపీ రాజన్న, సర్పంచ్ ఉగ్గిన అమ్మతల్లి, తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు 45 మందిహాజరు

కొత్తవలసరూరల్: నరపాం కోస్టల్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు 45 మంది హాజరయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.కె.నరసింహారాజు తెలిపారు. సీఎంఎస్‌టీ ఐటీ సర్వీసెస్ సంస్థలో పనిచేసేందుకు 300 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించగా శుక్రవారం కేవలం 45 మందే హాజరయ్యారు. వీరికి జామ్ అండ్ హెచ్‌ఆర్ రెండురౌండ్లు ఇంటర్వ్యూలు పూర్తయ్యాయని తుదిదశలో టెక్నికల్‌విభాగంలో ఎంపికైనవారి వివరాలు రెండు మూడు రోజుల్లో సంస్థ ప్రతినిధులుప్రకటిస్తారనీ ఎంపికైనవారు బెంగళూరులోగల సంస్థలో 8 వేల ప్రారంభపు జీతంనుంచి పనిచేస్తారని సితం కాలేజీ ప్లేస్ మెంటు అధికారి అడపా శ్రీనివాసరావు తెలిపారు.

ఆర్టీసీ నష్టాలకు ప్రభుత్వ విధానాలే కారణం

- ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మాకర్



మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మాకర్

విజయనగరం అర్బన్: ప్రభుత్వం రవాణా వ్యవస్థపై అవలంబిస్తున్న తీరువల్లే ఆర్టీసీ నష్టాల మార్గాన పడుతోందని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పద్మాకర్ ఆరోపించారు. స్థానిక అమర్‌భవనంలో శుక్రవారం నిర్వహించిన విజయనగరం, శ్రీకాకుళం పరిధిలోని నార్త్ ఈస్ట్ కోస్టు (నెక్) రీజియన్ కమిటీ సంఘం మహాసభలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ సంస్థ ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వం ఏ మాత్రం ఆలోచించడం లేదని, పెచ్చు మీరుతున్న అక్రమ రవాణా వాహనాలను అదుపులోకి తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో విలీనం చేస్తే సమస్యలన్నీ సమసి పోతాయని, అందుకు ప్రభుత్వంపై గుర్తింపు సంఘం ఒత్తిడి తేవడం లేదని ఆరోపించారు. స్వల్ప మెజార్టీతో గెలిచిన ఎన్‌ఎంయూ ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ చేయలేదని ఆరోపించారు. మరికొద్ది నెలల్లో జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తామని, ఆ దిశగా ప్రతి సభ్యుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. నష్టాలు ఎలా వస్తున్నాయో నిశితంగా పరిశీలించకుండా పల్లెవెలుగు బస్సులను రద్దు చేయడాన్ని మానుకోవాలని కోరారు. గ్రామీణ ప్రజలకు ఆర్టీసీ సేవలు దూరమైతే సంస్థ మనుగడకు మంచిది కాదని హెచ్చరించారు. రీజియన్ అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదమజ్జి సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.అన్నపూర్ణ, జోనల్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరావు, కార్యదర్శి పి.భానుమూర్తి, సీసీఎస్ సభ్యుడు ఎం.ఎస్.రావు, తొమ్మిది డిపో కమిటీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈయూ రీజియన్ కార్యదర్శిగా రవికాంత్

ఎంప్లాయాస్ యూనియన్ నెక్ రీజియన్ కార్యదర్శిగా ఇంతవరకు ఉన్న పి.భానుమూర్తి జోనల్ కమిటీకి కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన ఈ పదవిని ఇంతవరకు కోశాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జి.రవికాంత్‌కు అప్పగించారు. ఈ మేరకు రీజియన్ మహాసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సమస్య పరిష్కరించేవరకు పోరాడతాం


బహిరంగ సభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

పార్వతీపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏజెంట్లు, ఖాతాదారులు, నాయకులు

- అగ్రిగోల్డ్ బాధితుల సభలో ఆ సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల
- అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చి మోసం చేశారు..
- బాధితులు వీధిన పడినా నేతలకు పట్టడం లేదు

పార్వతీపురంటౌన్: అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల నుంచి వినతులు స్వీకరించేందుకు, సమస్యను తెలుసుకునేందుకు చేపట్టిన బస్సుయాత్ర శుక్రవారం పార్వతీపురానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్టీసీ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అగ్రిగోల్డ్ సంస్థ ఎనిమిది రాష్ట్రాల్లో 32 లక్షల మంది ఖాతాదారుల నుంచి 7,600 కోట్ల సొమ్మును కాజేసిందని, దానిని వెంటనే చెల్లించాలని, మృతిచెందిన అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిల్లల చదువులకు, వివాహాల కోసం లక్షలాది పేద కుటుంబాలు దాచుకున్న సొమ్ముకు దిక్కులేకుండా పోయిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకొచ్చి మూడేళ్లు గడిచినా స్పందించక పోవడం విచారకరమన్నారు. తక్షణమే సంస్థ చైర్మన్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి, అగ్రిగోల్డ్ బాధిత సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు బాధితుల సమస్యపై ఒక్కసారైనా అసెంబ్లీలో ప్రస్తావించారా అని ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇ.వి.నాయుడు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించి.. మోసం చేస్తున్నారని విమర్శించారు. సమస్య పరిష్కరించే వరకు పోరాటానికి ప్రతి ఖాతాదారుడు, ఏజెంట్ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు ఆర్‌వీఎస్ కుమార్, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.విశ్వనాథరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, సహాయ కార్యదర్శి బి.చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి వై.నాగలక్ష్మి, పార్వతీపురం బాధిత సంఘం అధ్యక్షుడు జి. శ్రీనివాసరావు, రాయగడ(ఒడిశా) బాధిత సంఘ అధ్యక్షుడు ఈశ్వర్ పట్నాయక్, గుంటూరు జిల్లా నాయకులు కె.అగస్టీన్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, అనంతపురం జిల్లా నాయకులు ఎన్.శ్రీనివాసరావు, పార్వతీపురం కోశాధికారి ఎస్.అనంతరావు, గెంబలి శ్రీనివాసరావు, గోవింద, రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ సత్తి ప్రకాశం, పార్వతీపురం పరిసర ప్రాంతం, ఒడిశా ప్రాంత ఏజెంట్లు, ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఆర్‌పీల వేతనం పెంపుపై హర్షం

- ఏపీ క్లస్టర్ రీసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్


డీఈవో అరుణకుమారిని కలిసిన సీఆర్‌పీలు

విజయనగరం అర్బన్: విద్యాశాఖలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్‌పీ) వేతనాల పెంపు నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రీసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సభ్యులు, సీఆర్‌పీలు హర్షం వ్యక్తం చేశారు. డీఈవో ఎస్.అరుణకుమారి, సర్వశిక్షా అభియాన్ పీవో ఎస్.లక్ష్మణరావును శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులను కలిసిన వారిలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రమేష్‌నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.గురువులు, జిల్లా నాయకులు ఆర్.శంకర్, ఎస్.లక్ష్మణరావు, జాకీ, ఆర్.అనిత, ఎస్.సంతోషి, పాపారావు, బ్రహ్మాజీ, రామారావు, అప్పారావు, వెంకటరమణ, సత్యనారాయణ, వైకుంఠం, పార్వతీశం తదితరులు ఉన్నారు.

వేతనాలు పెంచకపోవడం అన్యాయం

సర్వశిక్షా అభియాన్ పరిధిలోని సీఆర్‌పీల మాదిరిగానే కేజీబీవీ ఎస్‌ఓలు, సీఆర్‌టీలు, వివిధ కేడర్‌లోని సిబ్బందికి వేతనాలు పెంచకపోవడం అన్యాయమని కేజీబీవీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు కె.విజయగౌరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి ఆమోదించిన వేతనాల ప్రతిపాదనలను ప్రభుత్వం తగ్గించడం సరికాదన్నారు.

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాక నేడు

విజయనగరం గంటస్తంభం: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం సాయంత్రం 6.30 గంటలకు విజయనగరం చేరుకుంటారు. 21వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం 4.30 గంటలకు విజయనగరం నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్తారని ఎంపీ కార్యాలయ వర్గాలు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి.

అగ్రిగోల్డ్ జీపు జాతా నేడు

విజయనగరం పూల్‌బాగ్: జిల్లా కేంద్రంలోని కోటకు శనివారం విచ్చేస్తున్న అగ్రిగోల్డ్ జీపుజాతాను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కోట వద్ద బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొంటారన్నారు.

ఆశ్రమ పాఠశాలలకు గ్యాస్ సరఫరా చేయాలి


గ్యాస్‌డీలర్లతో సమీక్షిస్తున్న ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీషా

పార్వతీపురంటౌన్: ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు ఇండెంట్ ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని గ్యాస్ డీలర్లను ఐటీడీఏ పీఓ డాక్టర్ జి.లక్ష్మీషా ఆదేశించారు. తన కార్యాలయంలో పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం గ్యాస్ డీలర్లు, ఏటీడబ్ల్యూవోలతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, పోస్టు మెట్రిక్ కళాశాలలకు గ్యాస్ నిరంతరం సరఫరా చేయాలని సూచించారు. పాఠశాలల్లో వంట చెరుకు వినియోగించకుండా ఏటీడబ్ల్యూవోలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీడీ వి.నారాయణడు, జీసీసీ డీఎం భాస్కరరావు, పీఎంఆర్‌సీ సుబ్రహ్మణ్యం, ఏటీడబ్ల్యూవో శ్రీనివాసరావు, విద్యారాణి, మారుతీబాయ్, పార్వతీపురం గ్యాస్ డీలర్ పెంటపాటి కిరణ్, సాలూరు కన్నారావు, జీసీసీ గ్యాస్ సూపరింటెండెంట్ అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెంటు.. భల్లాలదేవుడు..

- తెంటును విలన్‌ను చేసిన కౌన్సిలర్
- మండిపడిన తెంటు వర్గీయులు
- టీడీపీలో బయటపడిన వర్గ విభేదాలు


మాట్లాడుతున్న కౌన్సిలర్ సుంకరి సాయి రమేష్

బొబ్బిలి రూరల్: టీడీపీ బొబ్బిలి పట్టణ కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఓ కౌన్సిలర్ రాజుల మెప్పుకోసం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తెంటు లక్ష్మునాయుడుని ఏకంగా విలన్ చేసేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆరో వార్డు కౌన్సిలర్ సుంకరి సాయిరమేష్ మాట్లాడుతూ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అమరేంద్ర బాహుబలి అని, నియోజకవర్గ ఇన్‌చార్జి తెంటు లక్ష్మునాయుడు భల్లాలదేవుడని, మున్సిపల్ చైర్‌పర్సన్ శివగామి అని, ఇతరత్రా వ్యాఖ్యలు చేశారు. దీంతో తెంటు వర్గీయులు తమ నాయకుడిని విలన్‌గా చిత్రీకరించి మాట్లాడడంతో ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు మాట్లాడడానికి ప్రయత్నిస్తే తెంటు వద్దని సైగ చేశారు. రాజులు టీడీపీలోకి వచ్చాక వారివెంట తెంటు లక్ష్మునాయుడు కోటలో దూరిపోవడం ఆయన అనుయాయులకు నచ్చడం లేదు.

మరోవైపు రాజులు గతంలో పెద్దింటి జగన్మోహనరావు, వాకాడ నాగేశ్వరరావు, ఇంటి గోపాలరావు, డాక్టర్ కాశినాయుడు వంటి వారినే దూరం చేశారని, సెకండ్ క్యాడర్ లేకుండా చేస్తారని, ముఖ్యంగా తమకు పోటీలేకుండా కొప్పల వెలమ సామాజిక వర్గానికి చెక్‌పెడతారని ఈ విషయంలో తెంటు లక్ష్మునాయుడు జాగ్రత్త వహించాల్సి ఉంటుందని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఓ కౌన్సిలర్ రాజుల మెప్పుకోసం తెంటును అవహేళనచేసి మాట్లాడితే తాము కోటలో ఏమీ మాట్లాడలేకపోయామని, రాబోయే రోజుల్లో ఎన్ని ఎదుర్కోవాలో అంటూ తెంటు అభిమానులు మదనపడుతున్నారు. కాగా, తెంటుకు చెక్ పెడుతున్నామంటూ రాజుల వర్గం బహిరంగంగా చెబుతూ సంతోష పడుతోంది.

ఆదిభట్ల విగ్రహ పునఃప్రతిష్ట

- ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల
- 31న సంగీత కళాశాలలో కాంస్య విగ్రహం ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేసిన కళాభిమానులు, కళాకారులు


ఆదిభట్ల విగ్రహం వద్ద హరికథ కీర్తనాలాపన చేస్తున్న కళాకారులు

విజయనగరం టౌన్: స్థానిక గాంధీపార్కు వెన్‌లక్ గ్రంథాలయ ఆవరణలోని హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు విగ్రహాన్ని దుండగులు నాశనం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కళాకారులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి ముహూర్తం ప్రకారం ఆదిభట్ల నూతన విగ్రహాన్ని అదే స్థలంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ నేతృత్వంలో శుక్రవారం పునఃప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ మహనీయులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. విగ్రహానికి రక్షణ కంచె నిర్మాణానికి ఆదిభట్ల అభిమానులు ముందుకు రావడం సంతోషకరమన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన అరుణ ప్రసాద్ వడయార్ విగ్రహాన్ని చక్కగా తయారుచేశారన్నారు. విగ్రహం ఏర్పాటుపై సాహితీవేత్త, ఆదిభట్ల కళాపీఠం ప్రతినిధులు డాక్టర్ ఎ.గోపాలరావు, బుచ్చిబాబు, శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపకురాలు, మూవీ ఆర్టిస్ట్ పడాల కల్యాణిలు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం మహారాజా సంగీత, నృత్యకళాశాల ప్రిన్సిపాల్ బురిడి అనూరాధా పరశురామ్ మాట్లాడుతూ ఈ నెల 31న కళాశాల ఆవరణలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు వెల్లడించారు. అనంతరం హరికథా కళాకారులు తమ గానాలాపనతో ఆదిభట్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, డాక్టర్ వీఎస్.ప్రసాద్, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, బీజేపీ నాయకులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, ధవళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు

ఆదిభట్ల నారాయణదాసు 153వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆరాధనోత్సవ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాలరావు తెలిపారు. గాంధీపార్కులో ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 20న ఆదివారం ఉదయం 8 గంటలకు ఊరేగింపు, అనంతరం స్థానిక లయన్స్ క్లబ్‌లో దాస పూజాధికాలు, 10 గంటలకు సీతాకళ్యాణం హరికథను హరికథాచూడామణి పడాల కల్యాణి భాగవతార్‌తో నిర్వహిస్తామన్నారు. రాత్రి 8 గంటల వరకు ద్రౌపదీ స్వయం వరం, విశ్వామిత్ర యాగసంరక్షణం, భీష్మ విజయం, హరిసర్వోత్తమ గోవింద, భీష్మ ప్రతిష్ట, ద్రౌపదీ విజయం తదితర హరికథలను హరికథకులు వివరిస్తారన్నారు. 21న సోమవారం ఉదయం 10 నుంచి రాత్రి 8 వరకూ హరికథకులు హరికథలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో దేవరాజు గోపాలకృష్ణ, హరికథకురాలు కాళ్ల నిర్మలలు పాల్గొన్నారు.

'అగ్రిగోల్డ్ బస్సు యాత్ర'కు ఆప్ మద్దతు

విజయనగరం అర్బన్: అగ్రిగోల్డ్ బాధితులు చేపడుతున్న బస్సుయాత్రకు ఆమ్ ఆద్మీ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.దయానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు చేపడుతున్న బస్సుయాత్ర ఈ నెల 19న జిల్లాలోకి ప్రవేశిస్తుందని, ఆ సమయంలో పార్టీ నాయకులంతా అందులో పాల్గొని తమ సంఘీభావం తెలియజేస్తామన్నారు.

పాఠశాలల్లో ఎం–ఆర్ వ్యాక్సినేషన్ పూర్తి



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి

విజయనగరం రూరల్: మండలంలోని రాకోడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉన్న పాఠశాలల్లో తట్టు–రూబెల్లా (ఎం–ఆర్) వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తయిందని పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.పావని తెలిపారు. పట్టణ పరిధిలోని కేఎల్‌పురంలో శుక్రవారం వ్యాక్సినేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారులకు తప్పకుండా వ్యాక్సిన్ వేయాలన్నారు. కార్యక్రమాల్లో పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈఓ వీవీఆర్ఎం రాజు, ఆరోగ్య పర్యవేక్షకులు ప్రభాకర్, సత్యనారాయణ, హెచ్‌వీ వీకే సత్యవతి, మీనాకుమారి, ఆరోగ్య సహాయకులు చిన్నారావు, కృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రావణలక్ష్మికి విశేష పూజలు

విజయనగరం టౌన్: శ్రావణమాసం చివరి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేటలో మన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు ఫణిహారం మణిబాబు, శ్రీధర్ సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అవనాపు శివప్రసాద్, కార్యదర్శి కందిమురళీనాయుడు, రామలింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట సీతారామాంజనేయస్వామి ఆలయంలో

పట్టణంలోని హుకుంపేట సీతారామాంజనేయస్వామి ఆలయంలో మహిళలు సామూహిక లక్ష కుంకుమార్చనలతో లక్ష్మీదేవిని ఆరాధించారు. ఆలయ అర్చకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఏకాదశి పూజలు నిర్వహించారు. అలాగే కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని పుష్పాలతో అందంగా అలంకరించారు.

ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

శ్రావణమాసం నాలుగో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఉన్న పైడితల్లి అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. వేదపండితులు శంబరి శంకరం, వెలువలపల్లి నరసింహామూర్తిలు అమ్మవారికి విశిష్ట పూజలు చేశారు.



అనంతరం ఆలయ ఆవరణలో అధిక సంఖ్యలో మహిళలతో కుంకుమ పూజలు చేయించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పీవీవీఎస్. భానురాజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి పాలాభిషేకం

పట్టణంలోని సిటీబస్టాండ్ వద్ద ఉన్న కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ప్రధానార్చకుడు వీకే గాయత్రిశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేపట్టారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషపై పట్టు పెంచేందుకు 'ఇంగ్లిష్ క్లబ్'

విజయనగరం అర్బన్: పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఆంగ్లభాషపై పట్టు పెంచేందుకు 'ఇంగ్లిష్ క్లబ్'ను ఏర్పాటు చేస్తున్నామని ఆ సంస్థ రీజనల్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ నీతూమిత్రా తెలిపారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ప్రతి విద్యార్థీ ఈ క్లబ్‌లో చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం ఇంగ్లిష్ క్లబ్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు బ్యాడ్జీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజనల్ డీన్ సీహెచ్ శేషు, ప్రిన్సిపాల్ ఎం.ప్రభావతి దేవి, ఎన్.నవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సంగీతం–పరిరక్షణ'పై చర్చ

విజయనగరం టౌన్: ఫ్రెండ్స్ ఫైనార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోట వద్ద ఉన్న అరవింద ఆశ్రమంలో 'సంగీతం దాని పరిరక్షణ' అనే అంశంపై శుక్రవారం చర్చ నిర్వహించారు. శ్రోతలు, సంగీతజ్ఞులు, అధ్యాపకులు పాల్గొని వారి అభిప్రాయాలను తెలిపారు. ప్రస్తుత శాస్త్రీయ సంగీతం దానిలో వచ్చిన మార్పులను గమనిస్తూ భావితరాలకు ఏఏ కార్యక్రమాలు చేస్తే మన సంగీతం విలువలు, ప్రాధాన్యతను కాపాడుకోవచ్చనే అంశంపై విశేషంగా చర్చించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ధవళ సర్వేశ్వరరావు, కార్యదర్శి మండపాక రవి, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

హిమగిరి – అనేబుల్ క్రియేషన్	కృష్ణా –జయ జానకి నాయక
సప్తగిరి –లై	
లీలామహల్ – జయ జానకి నాయక	ఐనాక్స్ :
రంజని – ఆనందో బ్రహ్మ	ఆనందో బ్రహ్మ
శివరంజని – ఆనందో బ్రహ్మ	నేనే రాజు నేనే మంత్రి
ఎన్‌సీఎస్ – లై	జయ జానకి నాయక
న్యూపూర్ణ –నేనే రాజు నేనే మంత్రి	ఫిదా
ఆదిత్య – నక్షత్రం	అనేబుల్ క్రియేషన్

గ్యాస్ సమాచారం

గ్యాస్ ఏజెన్సీ	బుక్ చేసిన తేదీ	డెలివరీతేదీ
సాయి హెచ్‌పీ(234523)	19	21
ఎన్‌సీఎస్ (224177)	19	21
ఎన్‌వీఆర్ (225810)	19	21
శ్రీనివాస(224301)	19	21

రైతుబజారు ధరలు (శుక్రవారం)

కూరగాయలు	ధర		
వంగ(తెలుపు)	రూ.26	బంగాళాదుంపలు	రూ.10
వంగ(నలుపు)	రూ.24	అల్లం	రూ.50
టమాటా దేశవాళీ	రూ.44	పచ్చిమిర్చి	రూ.44/48
టమాటా హైబ్రిడ్	రూ. 42	వెల్లుల్లి	రూ.50
బెండ	రూ.24	గోరుచిక్కుడు	రూ.27
కాకర	రూ.22	మునక్కాడలు	రూ.48
బీర	రూ.22	కాప్సికమ్	రూ.52
క్యాబేజీ	రూ.24	కీరదోస	రూ.28
పొడుగు చిక్కుడు	రూ.26/32	నక్కదోస	రూ.18
క్యారెట్	రూ.26	కంద	రూ.28
దొండ	రూ.26	చామ	రూ.22
బీట్‌రూట్	రూ.34	ఫ్రెంచ్ బీన్స్	రూ.47
ఉల్లిపాయలు	రూ.23	పొటల్స్	రూ.40
		ఆగాకరకాయలు	రూ.44/78

ముర్రుపాలు ఆరోగ్యం

విజయనగరం ఫోర్ట్: పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ జాయింట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్యామసుందరి తెలిపారు. శుక్రవారం స్థానిక వీటీ అగ్రహారం బీసీ కాలనీలోని అంగన్‌వాడీకేంద్రంలో సామూహిక సీమంతం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిపాలలో రోగ నిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారు. దీనివల్ల పిల్లలు వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏపీడీ ఉషారాణి, సీడీపీఓ శ్రీదేవి, సూపర్‌వైజర్ సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

గోమాతను పూజించండి..

విజయనగరం కంటోన్మెంట్: గోమాతను అందరూ పవిత్రంగా పూజించాలని గోవులు, జంతువుల సంరక్షణ సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వీబీఎస్ సూర్యారామ్, గండికోట శాంతి అన్నారు.

ఈ మేరకు శుక్రవారం స్థానిక పైడితల్లి దేవాలయంలో గోమాతకు పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణా, వధించడం వంటి కార్యక్రమాలకు స్వస్తి పలకాలన్నారు. మూగజీవాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



పుస్తకాలు అందుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు నోట్‌బుక్స్ వితరణ

విజయనగరం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ సంస్కృత ఉన్నత పాఠశాల విద్యార్థులకు పట్టణానికి చెందిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు శుక్రవారం నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన 350 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేసినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో కళాశాల జోనల్ ఏఓ నర్సునాయుడు, ప్రిన్సిపాల్ అల్లాడి శ్రీనివాసులనాయుడు, ఏఓ కె.మధుసూదనరావు, ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులను అక్కున చేర్చుకోవాలి



వృద్ధులకు పండ్లు అందజేస్తున్న రాజు

విజయనగరం టౌన్:

నిర్లక్ష్యానికి గురైన వృద్ధులను అక్కున చేర్చుకుంటున్న వృద్ధాశ్రమాలకు చేయూత నందించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని విజయనగరానికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి కొండా రాజు తెలిపారు. పట్టణంలోని కంటోన్మెంట్‌లో ఉన్న ఎస్‌వీఎస్ వృద్ధాశ్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించి తన కుమార్తె స్వర్గీయ కె.సంధ్య జ్ఞాపకార్థం వృద్ధులకు ఆశ్రయం కల్పించడం కోసం, భోజన ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్రాంత రైల్వే ఉద్యోగి మార్ల రఘుకుమార్, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

విజయనగరం రూరల్: మండల పరిధిలోని దుప్పాడ శ్రీక్షేత్రంలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. శ్రీ సాయిలలితా నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో గురుబ్రహ్మ, గణనాయక, కృష్ణం కలయసఖి సుందరం, దేవేంద్రమౌళి, తాయే యశోద పాటలకు ఎం.మానసజ్యోతి, కేవీఎస్ మానిక, ఎం.రోజా, ఎం.రేణుక, పి.తేజశ్విని, ఇ.మానిష ప్రదర్శనకు ఆహూతులు కరతాళధ్వనులతో ప్రశంసించారు. అలాగే కథక్, థిల్లానా నృత్యాలను వర్ష, బిల్లానా, ఎ.శిరీష, నిఖిత, సాత్విక, నిత్య, హర్షిత, రజిత, మోహమహతి, శ్రీనిధి, తదితరులు ప్రదర్శించారు.



చిన్నారుల నృత్య ప్రదర్శన

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

జనరల్ స్టడీస్
జీకే & కరెంట్ అఫైర్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్



16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



పసుపు కొమ్ములతో అమ్మవారి అలంకరణ


జామిలో పసుపు కొమ్ముల తో ప్రత్యేక అలంకరణతో కన్యకపరమేశ్వరి అమ్మవారు

జామి: మండలకేంద్రమైన జామి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని, పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్నకనకదుర్గ అమ్మవారిని శ్రావణ శుక్రవారం ఆఖరి వారం సందర్భంగా పసుపు కొమ్ములతో అలంకరించారు. కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అర్చకుడు ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు లలితపారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఐ.సతీష్, ఐ.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు. కనకదుర్గ ఆలయంలో అర్చకుడు భగవాన్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పెంచిన మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి


సమావేశంలో పాల్గొన్న పార్టీ ప్రతినిధులు

విజయనగరం పూల్‌బాగ్: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాల విద్యార్థులకు పెంచిన మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని లోక్‌జన శక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మండపాక అప్పలరాము డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీసీ, ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ రుణ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆయన వెంట పార్టీ నాయకులు శంకరరావు, ఎల్‌బీ నాయుడు, ఎ.అప్పారావు, రాఘవలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణపై దృష్టిసారించాలి

- ఇంజినీరింగ్ లోపాలను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలి
- రహదారులపై మద్యం దుకాణాలను తొలగించాలి
- పట్టణంలో రహదారుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి
- జేసీ శ్రీకేష్‌బాలాజీ లఠ్కర్


హాజరైన వివిధ శాఖలకు చెందిన అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ లఠ్కర్

విజయనగరం మున్సిపాలిటీ:

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ శ్రీకేష్‌బాలాజీ లఠ్కర్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన రవాణా, పోలీస్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులతో కూడిన జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో 15 కూడళ్లలో ట్రాఫిక్ వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆధునిక సిగ్నల్ వ్యవస్థ, సీసీ కెమేరాల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. పట్టణంలో పశువుల సంచారాన్ని నియంత్రించే బాధ్యత మున్సిపాలిటీ తీసుకోవాలని, విస్తరణ జరిగే మార్గాల్లో ట్రాఫిక్ మళ్లించేందుకు పక్కా చర్యలు చేపట్టాలన్నారు.

మద్యం దుకాణాలు తొలగించాలి

జాతీయ, రాష్ట్రీయ రహదారులపై ఉన్న మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని అబ్కారీ శాఖ అధికారులను జేసీ ఆదేశించారు. పట్టణంలోని ద్వారపూడి వద్ద రోడ్డు ఆక్రమణలు తక్షణమే తొలగించాలన్నారు. త్వరలో జరగనున్న పైడితల్లమ్మవారి జాతరకు ముందస్తుగా ట్రాఫిక్ నియంత్రణ కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ఉన్న ఇంజినీరింగ్ లోపాలను రోడ్లు భవనాల శాఖ, రవాణ శాఖ, పోలీస్, జాతీయ రహదారుల శాఖ సంయుక్తంగా తనిఖీలు చేసి లోపాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించే 29 బ్లాక్ స్పాట్‌లలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంతో పాటు, ప్రధాన కూడళ్లలో ఆక్రమణలు తొలగించాలన్నారు. జాతీయ రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కె.ఎల్.పురం నుంచి కలెక్టరేట్ వరకు లైటింగ్ పనులు చేపట్టాలని, ఎక్కువ లోడుతో పాఠశాలల పిల్లలను ఆటోలో ఎక్కకుండా నియంత్రించాలన్నారు. జిల్లాలో జరిగే రోడ్డు ప్రమాద బాధితులకు అత్యవసర ప్రాణాపాయ కేసులకు చికిత్స అందించేందుకు కేంద్రాసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ పాల్‌రాజు మాట్లాడుతూ జిల్లాలో సీతానగరం, గుర్ల, నెల్లిమర్ల, గరివిడి, కొత్తవలస, పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నియంత్రణకు రవాణా, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ బుక్, ఇన్సూరెన్స్ పత్రాలు లేకుండా ప్రయాణించే వాహన చోదకులపై ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఉప రవాణా అధికారి బి.కృష్ణవేణి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఆర్‌అండ్‌బీ ఈఈలు కె.చంద్రం, ఇ.ఆనందకుమార్, డీఈ కె.ఎస్.ఫణికుమార్, కేంద్రాసుపత్రి సూపరింటెండెంట్ సీతారామరాజు, విద్యాశాఖ ఏడీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'రైతే బాహుబలి'కి ప్రశంసల జల్లు


ఢిల్లీ సీఎం చేతులమీదుకు అవార్డు అందుకుంటున్న

వేపాడ: భారత దేశ రైతు జీవన శైలిని వర్ణిస్తూ చిత్రదర్శకుడు పి.సి.ఆదిత్య బృందం రూపొందించిన 'రైతే బాహుబలి' దృశ్య గీతం జాతీయ స్థాయిలో ప్రశంసలు రావడం ఆనందంగా ఉందని డైరెక్టర్ ఆదిత్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంగీతదర్శకుడు ఎం.ఎం.కీరవాణి అందించిన 'దండాలయ్య బాహుబలి' పాట స్ఫూర్తితో తమ బృందం రైతులపై రూపొందించిన దృశ్యగీతాన్ని తిలకించిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ చిత్రదర్శకుడు ఆదిత్యతో పాటు నిర్మాత రావుల మోహన్‌రెడ్డి, సినిమాటో గ్రాఫర్ ఎం.అరవిందరెడ్డిలను అభినందించారన్నారు. ఈ సందర్భంగా శిఖరం ఆర్ట్స్ థియేటర్ యాజమాన్యం రైతు బాహుబలి బృందానికి కేజ్రీవాల్ చేతుల మీదుగా విజయపురస్కారాలు అందజేసింది. దేశానికి వెన్నుముఖ అయిన రైతుపై చిత్రీకరించిన బృందం ధన్యులని పేర్కొంది. ఈ పాటను హిందీలో అనువదించాలని కేజ్రీవాల్ సూచించారన్నారు. ఢిల్లీ సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, సీఎం సూచనల మేరకు ఈ దృశ్యగీతాన్ని హిందీలో అనువదించి భారతీయ రైతుకు అంకితమిస్తామన్నారు.

20న ఏపీయూడబ్ల్యూజే మహాసభ

- యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీఎస్ఎస్‌వీ ప్రసాద్



మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీఎస్ఎస్‌వీ ప్రసాద్

విజయనగరం మున్సిపాలిటీ: ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) మహాసభ వజ్రోత్సవ వేడుకలు ఈ నెల 20న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు జరిగే కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుతో పాటు జిల్లా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావులు హాజరవుతారన్నారు. పత్రికా విలువల పరిరక్షణపై చర్చిస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలు, హక్కులపై చర్చించిన అనంతరం యూనియన్ జిల్లా శాఖ, ఎలక్ట్రానిక్ మీడియా శాఖ, చిన్న-మధ్యతరహా పత్రికల జిల్లా శాఖలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. అదే రోజున ప్రెస్‌క్లబ్ రజతోత్సవాలకు సంబంధించి ప్రత్యేక కమిటీ నియమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి వి.మహాపాత్రో, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై.ఎస్.పంతులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు టి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

SAKSHI MEDIA GROUP www.sakshi.com

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక

భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/-లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న **CD** అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన **ఫోన్ నంబరు: 9010203717.**

వాసవీ కరెన్సీ మాత!


కరెన్సీ నోట్లతో అమ్మవారు

శ్రావణమాస శుక్రవారం సందర్భంగా విజయనగరం జిల్లా సాలూరు కన్యకాపరమేశ్వరి అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించారు. అలంకరణకు ఎక్కువగా రూ. 500, రూ. 200 నోట్లే వినియోగించారు. ఇందుకోసం వాడిన కరెన్సీ మొత్తం రూ. లక్షని నిర్వాహకులు తెలిపారు. కరెన్సీతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. - సాలూరు



కేంద్రాస్పత్రిలోని క్యాజువాలిటీలో ఆక్సిజన్ తీసుకుంటున్న రోగి

సాక్షి ఫోకస్

లబ్‌డబ్.. లబ్‌డబ్...

ప్రాణాపాయ పరిస్థితిలో ఊపిరి స్తంభిస్తుంది. శ్వాస అందక గుండె కొట్టుకుంటుంది. ప్రాణవాయువు అందకపోతే ప్రాణమే పోతుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో అదే జరిగింది. ముక్కుపచ్చలారని చిన్నారుల్ని బలి తీసుకుంది. విజయనగరం కేంద్రాస్పత్రిలో కేవలం రెండే వార్డుల్లో ప్రాణవాయువు సౌకర్యం ఉంది. సాలూరు ప్రభుత్వాస్పత్రిలో తీవ్ర కొరత ఉంది. ప్రాణవాయువు సరఫరాలో మెరుగైన విధానం అమలవకపోతే నిండు ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. - సాక్షి నెట్‌వర్క్

- రెండు వార్డుల్లోనే సెంట్రల్ ఆక్సిజన్
- కొన్ని పడకలకే పరిమితం
- జిల్లా కేంద్రాస్పత్రిలో రోగుల పాట్లు
- సాలూరు పీహెచ్‌సీలో ఆక్సిజన్ కొరత

రెండు వార్డుల్లోనే సెంట్రల్ ఆక్సిజన్ | అదికూడా కొన్ని పడకలకే పరిమితం | మిగతా వార్డుల్లో సిలిండర్లే దిక్కు | వార్డుకు ఒక్కటే కేటాయింపు | జిల్లా కేంద్రాస్పత్రిలో రోగుల అవస్థలు

‘ఊపిరాడని’ ఆస్పత్రి



కేంద్రాస్పత్రిలోని పిల్లల వార్డులో ఒకే ఒక్క ఆక్సిజన్ సిలిండర్

విజయనగరం ఫోర్ట్: విజయనగరం కేంద్రాస్పత్రిలో 200 పడకలున్నాయి. రోజూ 1300 నుంచి 1500 వరకు ఓపీ ఉంటుంది. ఇన్‌పేషెంట్లు 180 నుంచి 200 మంది వరకు ఉంటారు. కేంద్రాస్పత్రిలో క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ, మహిళలు, పురుషుల శస్త్రచికిత్సలు, మెడికల్, ఆరోగ్యశ్రీ, పిల్లలు, బర్నింగ్, మానసిక, ఎస్ఎన్‌సీయూ, డయేరియా తదితర వార్డులున్నాయి.

రెండు వార్డుల్లోనే సదుపాయం

కేంద్రాస్పత్రిలోని క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ వార్డుల్లో మాత్రమే సెంట్రల్ ఆక్సిజన్ ఉంది. అది కూడా అన్ని పడకలకు ఏర్పాటు చేయలేదు, క్యాజువాలిటీలో ఆరు పడకలుంటే నాలుగు పడకలకు ఈ సౌకర్యం ఉంది. ఎమర్జెన్సీ వార్డులో 13 పడకలుంటే 8 పడకలకు సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ ఉంది. మిగతా వాటికి లేదు. ఒకేసారి క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ రోగులకు అవసరమైతే సాధారణ సిలిండర్లనే పెట్టాల్సి వస్తోంది

ఒక్క సిలిండర్‌తో అవస్థలు

క్యాజువాలిటీ, ఎమర్జెన్సీ వార్డు మినహా మిగిలిన వార్డుల్లో ఒకే ఒక్క 10 లీటర్ల సామర్థ్యం ఉన్న సిలిండర్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో ఒకేసారి ఇద్దరు, ముగ్గురికి ఆక్సిజన్ పెట్టాల్సి వస్తే ఇబ్బందే.

రెండు రకాల సిలిండర్లు

కేంద్రాస్పత్రిలో సెంట్రల్ ఆక్సిజన్‌కు ఆక్సిజన్ అందించే 47 లీటర్ల సామర్థ్యమున్న సిలిండర్లు 9 ఉన్నాయి. పది లీటర్ల సామర్థ్యమున్న సిలిండర్లు 43 ఉన్నాయి. సెంట్రల్ ఆక్సిజన్‌ను రోజుకు 5 నుంచి 8 మంది వరకు వినియోగిస్తారు. ఆక్సిజన్ నిమిత్తం కేంద్రాస్పత్రిలో నెలకు రూ.30 వేల వరకు ఖర్చు చేస్తారు.

ఘోషాస్పత్రిలో..

ఘోషాస్పత్రిలో నవజాతి శిశువుల ప్రత్యేక సంరక్షణ కేంద్రం (ఎస్ఎన్‌సీయూ) ఉంది. ఇందులో నవజాతి శిశువులకు చికిత్స అందిస్తారు. ఇక్కడ సెంట్రల్ ఆక్సిజన్ విధానం ఉంది. 47 లీటర్ల సామర్థ్యమున్న 20 సిలిండర్లున్నాయి. ఇక్కడ నెలకు ఆక్సిజన్ సిలిండర్ల కోసం రూ.30 వేల వరకు ఖర్చు చేస్తారు. ఘోషాస్పత్రిలో 150 పడకలున్నాయి. ఓపీ 500 నుంచి 600 వరకు ఉంటుంది. ఇన్‌పేషెంట్లు 140 మంది నుంచి 150 మంది వరకు ఉంటారు.

పదిమందికే ప్రాణవాయువు

● సరిపోని సిలిండర్లు ● సాలూరు సీహెచ్‌సీలో కొరత



ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్

సాలూరు రూరల్: సాలూరు సీహెచ్‌సీలో ఆక్సిజన్ నిల్వలు తగు స్థాయిలో లేవు. కేవలం నాలుగు ఆక్సిజన్ సిలిండర్లు, రెండు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌లు ఉన్నాయి.వీటితో సుమారు ఒకేసారి 10 మందికి మాత్రమే ఆక్సిజన్ అందించే అవకాశం ఉంది. విద్యుత్ సరఫరా లేకపోతే కాన్సన్‌ట్రేటర్‌లు పనిచేయవు. ఈ సీహెచ్‌సీకి సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల నుంచి అధికంగా రోగుల తాకిడి ఉంటుంది. ప్రసవ సమయంలో అవసరమైతే తల్లీబిడ్డలకు, క్షతగాత్రులకు ఆక్సిజన్ అందించాల్సి ఉంటుంది. సీహెచ్‌సీకి 16 ఆక్సిజన్ సిలిండర్లు కావాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని వైద్యుడు డాక్టర్ రామ్మూర్తి తెలిపారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సదుపాయం లేక జూలై 24న బాగువలస గ్రామానికి చెందిన చింతాడ చిన్నమ్మలు మృతి చెందడం తెలిసిందే.



సాలూరు సీహెచ్‌సీ ఆపరేషన్ థియేటర్‌లో ఆక్సిజన్ సిలిండర్

ఆక్సిజన్ నిల్వలు పుష్కలం



ఎస్.కోట సీహెచ్‌సీలో ఆక్సిజన్ సిలిండర్లు



బొబ్బిలి సీహెచ్‌సీలో ఆక్సిజన్ సిలిండర్లు

బొబ్బిలి రూరల్, బాడంగి, శృంగవరపుకోట: బొబ్బిలి సీహెచ్‌సీలో ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది. ఆస్పత్రిలో రోజూ ఓపీ దాదాపు 150 నుంచి 200 వరకు ఉంటుంది. సగటున రోజూ 2, 3 శస్త్ర చికిత్సలు జరుగుతుంటాయి. రెండు శస్త్రచికిత్సల థియేటర్లలో 16 ఆక్సిజన్ సిలిండర్లు, రెండు యంత్రాలున్నాయి. ఎనిమిది సిలిండర్లలో ఆక్సిజన్ అయిపోగానే వాటిని విశాఖలో నింపి తీసుకొస్తారు. అంబులెన్స్‌లో ఓ సిలిండర్ అందుబాటులో ఉంది. శస్త్రచికిత్స అవసరమైతే అర్ధ గంట లేదా గంట మాత్రమే ఆక్సిజన్ సిలిండర్ వాడతారు. ఒకటి 24 గంటల వరకు సరిపోతుంది. ఆస్పత్రిలో సరిపడినన్ని ఆక్సిజన్ నిలువలున్నట్టు వైద్యాధికారి డాక్టర్ జి.శశిభూషణ రావు తెలిపారు.

బాడంగి సీహెచ్‌సీలో..

బాడంగి సీహెచ్‌సీలో 14 ఏ–టైప్, 5బీ–టైప్ ఆక్సిజన్ సిలెండర్లున్నాయి. వీటిని గర్భిణుల ప్రసవ సమయం, సిజేరియన్ శస్త్రచికిత్సలు, ఆస్తమా, ఊపిరితిత్తుల రోగులకు వినియోగిస్తారు. మొత్తం 19 సిలిండర్లలో 9 ఖాళీ కాగానే తిరిగి నింపించి తీసుకొస్తారు. ప్రస్తుతం ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలిండర్ల కొరత లేదని సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.కల్యాణిదేవి తెలిపారు.

ఎస్.కోట సీహెచ్‌సీలో..

ఎస్.కోట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో 90 పడకలున్నాయి. ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలెండర్ల కొరత లేదు. నెలకు సుమారు 10 నుంచి12 ఆక్సిజన్ సిలిండర్ల వరకు వినియోగిస్తున్నట్టు సూపరింటెండెంట్ డాక్టర్ త్రినాథరావు తెలిపారు. ఆపరేషన్ థియేటర్‌లో నాలుగు, క్యాజువాలిటీలో 1, న్యూబోర్న్ కేర్ యూనిట్‌లో 1 చొప్పున వాడతామన్నారు. ఆస్పత్రిలో 16 వరకు ఉంచుతామని, నెలలో రోగుల అవసరాన్ని బట్టీ తెప్పిస్తుంటామన్నారు.

ఆక్సినేటర్లతో అండ

పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో సౌకర్యం ● ఆక్సినేటర్లతో తగ్గిన సిలిండర్ల వినియోగం

పార్వతీపురం టౌన్: పార్వతీపురం ఏరియా ఆస్పత్రి పరిధిలో వివిధ రకాల ఆక్సిజన్ సిలిండర్లు 51 వరకు ఉన్నాయి. ఇవి కాకుండా అయిదు ఆక్సినేటర్లు అందుబాటులో ఉన్నాయి. రోగి వద్దకే ఆక్సినేటర్లను తీసుకెళ్లి విద్యుత్ ఆధారంగా ఆక్సిజన్‌ను అందిస్తున్నారు. ఇవి వచ్చాక ఆక్సిజన్ సిలిండర్ల వినియోగం చాలా వరకు తగ్గింది. గతంలో 15 రోజులకోసారి ఇండెంట్ పెట్టాల్సి వచ్చేది. ఆక్సినేటర్లు అందుబాటులోకి వచ్చాక నెలరోజులకోసారి.. అంతకంటే ఎక్కువ సమయం ఇండెంట్ పెట్టడానికి సమయం సరిపోతుంది. గతంలో ఆక్సిజన్ సరఫరా చేసే సంస్థ సజావుగా పంపకపోవడంతో ఇబ్బందులు తలెత్తేవి. ప్రస్తుతం విశాఖపట్నం జిల్లా పరవాడ వద్ద ఉన్న సంస్థ ఇండెంట్ పెట్టిన రోజే సరఫరా చేస్తుండటంతో ఆక్సిజన్ కొరత లేదు.



సెంట్రల్ ఆక్సిజన్ విధానం

పార్వతీపురం ఏరియా ఆస్పత్రి

రోజూ ఆక్సిజన్ వినియోగం	20మంది
నవజాత శిశువులు	10మంది
ఆస్పత్రిలో సిలిండర్ల సంఖ్య	51
అందుబాటులో ఉన్న ఆక్సినేటర్లు	5



సిలిండర్ ద్వారా నేరుగా ఆక్సిజన్



ఏరియా ఆసుపత్రిలో ఆక్సినేటర్‌తో ఆక్సిజన్ అందుకుంటున్న నవజాత శిశువు

సెకండ్ ‘హ్యాండిస్తారు’.. జాగ్రత్త



అమ్మకానికి సిద్ధంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు

- మారు అమ్మకం వాహనాలతో బహుపరాక్
- చోరీ చేసి అమ్ముతున్న ప్రబుద్ధులు
- పోలీసులకు పట్టుబడితే చిక్కులు
- అన్నీ పరిశీలించాకే కొనాలి

ఉరుకులు పరుగుల జీవితంలో ద్విచక్రవాహనాల వినియోగం పెరిగింది. ఆర్థిక స్తోమత ఉన్నవారు కొత్తవి కొంటే.. సామాన్యులు పాత వాహనాలను కొంటున్నారు. స్వల్ప మరమ్మతులు చేయించి వినియోగిస్తున్నారు. అలాంటి వారికోసమే ప్రత్యేక షోరూమ్‌లు వెలిశాయి. చవగ్గా దొరుకుతుందని కొనేస్తే అడ్డంగా దొరికిపోతారు. దొంగ వాహనాలు అమ్మేవారూ ఉన్నారు. జాగ్రత్తగా వ్యవహరించకపోతే మీ వాహనానికే కాదు.. చేతికి కూడా చమురు వదులుతుంది.
- విజయనగరం మున్సిపాలిటీ

ఇటీవల కాలంలో చోరీ చేసిన బైకులను తక్కువ ధరకు అమ్మే ముఠాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయి. వీటి వలలో పడుతున్న సామాన్యులు తక్కువ ధరకు దొరికిందని సంబరపడి వాహనాలను కొంటున్నారు. పోలీసుల తనిఖీల్లో అది చోరీ వాహనమని తేలాక అవాక్కవుతున్నారు. సెల్‌ఫోన్లు, ఇతర వస్తువుల కొనుగోళ్లలోనూ ఇదే చేదు అనుభవం కొనుగోలుదారులకు ఎదురవుతోంది.

మోసపోతున్న గ్రామీణులు

ఇటీవల కాలంలో సెకండ్ హ్యాండ్ బైకుల అమ్మకాలు చురుగ్గా సాగుతున్నాయి. కొందరు వ్యాపారులు ప్రత్యేకంగా సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. మరికొందరు వ్యక్తులు కూడా ఈ తరహా వ్యాపారం చేస్తున్నారు. కానీ అపరిచితుల వద్ద వాహనాలను కొనేముందు అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఇక్కట్లు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గ్రామీణులు ఎక్కువగా ఈ ఉచ్చులో పడుతున్నారు.

కొనేముందు ఇవి పరిశీలించండి

- పాత వాహనాలను కొనుగోలు చేసేవారు వాటి అసలు రిజిస్ట్రేషన్ కార్డును కచ్చితంగా తీసుకోవాలి.
- కార్డుపై ఉన్న ఇంజన్, చాసిస్ నంబర్లను వాహనంపై ఉన్న సంఖ్యలతో సరిచూసుకోవాలి. వీటిలో తేడాలుంటే కొనుగోలు చేయకూడదు.
- అన్నీ సరిపోతే అసలు రిజిస్ట్రేషన్ కార్డును కొనుగోలుదారు పేరిట బదిలీ చేయించుకోవాలి.
- ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం వల్ల అన్ని రంగాల్లో నకిలీలుంటున్నాయి. అసలుకు ఏ మాత్రం తేడా లేకుండా నకిలీ రిజిస్ట్రేషన్ కార్డు తయారుచేసే సౌకర్యాలు కూడా అందుబాటులోకి వచ్చాయి.
- అసలు ధ్రువీకరణ పత్రాలను పోలిన నకిలీవి కూడా ఉంటున్నాయి. అందుకే సీబుక్‌లో నంబర్లు సరిపోయినా ఓ మారు సరిచూసుకుని వాహన హక్కులను తమపేరుపై తక్షణమే బదిలీ చేయించుకోవాలి.
- ద్విచక్రవాహనంపై ఇంజన్, చాసిస్‌పై సంఖ్యల్లోనూ టాంపరింగ్ చేసేవారున్నారు. ఇందులో సంఖ్యను మార్చు చేసి డూప్లికేట్ పత్రాలు సృష్టించి వాహనాలను అమ్మేవారున్నారు.



వాహనాల రికార్డులను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ధ్రువపరచుకున్నాకే కొనాలి

పాత వాహనాలను కొనేముందు వ్యక్తి నమ్మకస్తుడా? కాడా? అన్నది ధ్రువపరచుకోవాలి. వాహనం అసలు సీబుక్‌ను చూసి దానిపై సంఖ్యలను వాహనంపై ఉన్న సంఖ్యలతో సరిపోల్చుకోవాలి. లేకుంటే చిక్కులు తప్పవు. తక్షణమే రవాణా శాఖ కార్యాలయంలో ధ్రువ పత్రాలను బదిలీ చేయించుకోవాలి.
– ఎ.జానీ, మెకానిక్, బాలాజీ కూడలి, విజయనగరం